జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 7 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 07 | పేజీలు : 12 | వెల : 4/-

PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## వెనెజువెలా సంక్షోభం...




భారత్‌కు మేలు చేస్తుందంటున్న నిపుణులు!

వెనెజువెలా సంక్షోభంతో భారత్ ఆయిల్ బిల్లుపై తక్షణ ప్రభావం ఉండదన్న నిపుణులు

ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ సరఫరాలు మిగులు స్థాయిలో ఉన్నాయని వెల్లడి

ఇతర దేశాలతో పోలిస్తే వెనెజువెలా నుంచి భారత్‌కు తక్కువ ధరకే చమురు

అమెరికా జోక్యంతో భవిష్యత్తులో ధరలు తగ్గే అవకాశం ఉందని అంచనా

## స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

ప్రతి నీటి బొట్టూ ఆదాయంగా మారుస్తాం

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం విజయవాడలోని గవర్నర్ పేట నందు గల సమగ్ర జలవనరుల నిర్వహణ రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, "పర్ డ్రాప్ - మిగతా3లో



## భారత సైన్యం దెబ్బకు అప్పుడు అమెరికాకు పరుగుపెట్టిన పాకిస్థాన్

- 50కి పైగా సమావేశాలు!
- ఆపరేషన్ సిందూర్ కోసం అమెరికాతో పాక్ లాబీయింగ్ కోసం ప్రయత్నం
- ప్రభుత్వాధికారులు, చట్ట సభ్యులు, మీడియా సంస్థలతో 50కి పైగా సమావేశాలు




## యూపీలో 'ఎస్ఐఆర్'

- వివిధ కారణాలతో 2.8 కోట్ల ఓట్ల తొలగింపు
- 15.44 కోట్ల నుంచి ఎస్ఐఆర్ తర్వాత 12.56 కోట్లకు తగ్గిన ఓటర్లు
- శాశ్వత వలస, మరణాలు, ఒకటి కంటే ఎక్కువ చోట రిజిస్ట్రేషన్ల ఓటర్ల తొలగింత
- అభ్యంతరాలు ఉంటే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా సమర్పించవచ్చన్న అధికారులు

# ఏ చిన్న పొరపాటుకు తావివ్వొద్దు

- మంత్రులు, అధికారులు బాధ్యతగా పని చేయాలి
- సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- రూ.19,391 కోట్ల పెట్టుబడులకు, 11,753 ఉద్యోగాలకు ఆమోదం
- 2025లో అందరూ అద్భుతంగా పని చేశారు.. ఇప్పుడు ఇంకా స్పీడు పెంచాలి
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు



**అమరావతి**


ఏ చిన్న పొరపాటుకు కూడా తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సచివాలయంలో మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. గత 13 సమావేశాల్లో రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులకు, 8.23 లక్షల ఉద్యోగ అవకాశాలకు ఆమోదం తెలిపిన ఎస్ఐపీబీ. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులను ఎస్ఐపీబీలో ఆమోదించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2025 ఏడాదిలో పెట్టుబడులు అద్భుతంగా వచ్చాయని... అదే ఉత్సాహంతో 2026లో పనిచేయాలి. రాష్ట్రాభివద్ధికి మంత్రులు, అధికారులు అద్భుతంగా పని చేశారంటూ సీఎం చంద్రబాబు కితాబు. 2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పని చేశారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ తిరిగి వచ్చింది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ఎ భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, - మిగతా3లో

## వాయు కాలుష్యంపై కారణాలు గుర్తించండి

ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీం సూచన

ఈ మేరకు వాయు కాలుష్యంపై ఏర్పాటైన క్యామ్‌కు ఆదేశాలు జారీ

సమస్యకు మూలాలు, కారణాలు కనుక్కోకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నా లాభం లేదు




## కరువు సీమ సస్యశ్యామలంగా చేసింది ఎన్టీఆర్, చంద్రబాబే

- జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- రాయలసీమ ప్రాంతానికి సాగునీటి రూపంలో కష్ణా జలాలను తీసుకురావడం ద్వారా శాశ్వత పరిష్కారాన్ని చూపిన నాయకుడు నందమూరి తారకరామారావు
- దూరదృష్టితో తెలుగు గంగ, హంద్రీనివా, గాలేరునగరి, వెలుగోడు బ్యాలెన్సర్, గోరకల్లు, అవుకు, గండికోట వంటి అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు




**అమరావతి**

దార్శనికుడైన నారా చంద్రబాబు నాయుడు మరియు స్వర్గీయ ఎన్టీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పని చేస్తున్న కాలంలోనే రాయలసీమకు జీవనాడిలా ఉన్న ప్రతి నీటి వనరుకీ పునాది వేయడం జరిగిందని తద్వారా కరువు సీమ సస్యశ్యామల రత్నాల సీమగా మారిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి సాగునీటి రూపంలో కష్ణా జలాలను తీసుకురావడం ద్వారా శాశ్వత పరిష్కారాన్ని చూపిన నాయకుడు నందమూరి తారకరామారావు అన్నారు. 1983లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన రాయలసీమ - మిగతా3లో



## కేంద్ర బడ్జెట్ 2026 తేదీపై సందిగ్ధత

- ఫిబ్రవరి 1 లేదా 2..?
- సంప్రదాయాన్ని అనుసరిస్తారా..?
- బడ్జెట్‌పై మధ్యతరగతి ప్రజలు, రైతులు, యువత.. ఇలా ప్రతీ ఒక్కరూ కోటి ఆశలు
- నిర్మలమ్మ ప్రవేశపెట్టే ఈ బడ్జెట్ గురించి ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్రంగా చర్చ
- ఏటా బడ్జెట్‌ను ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది
- ఈ సారి ఫిబ్రవరి 1వ తేదీన ఆదివారం పడింది. దీంతో ఆ రోజు సెలవు కావడంతో బడ్జెట్ ప్రవేశ పెడతారా..? లేదా? అనే దానిపై సందిగ్ధత

# గ్రేట్ గ్రీన్ ఆఫ్ ఏపీ కావాలి

అటవీ శాఖ సమీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**అమరావతి**

గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కావాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. వెలగపూడిలోని సచివాలయం 2వ బ్లాక్ లో మంగళవారం ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అటవీశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, పీసీసీఎఫ్ చలపతిరావు, అడిషనల్ పీసీసీఎఫ్ శాంతిప్రియా పాండే, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కరువు సీమ సస్యశ్యామలంగా చేసింది ఎన్టీఆర్, చంద్రబాబే

-మొదటిపేజీ తరువాయి

కరువును నివారించేందుకు సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమని గుర్తించి, దూరదష్టితో తెలుగు గంగ, హంద్రీనివా, గాలేరునగరి, వెలుగోడు బ్యాలెన్సర్, గోరకల్లు, అవుకు, గండికోట వంటి అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆ మార్గంలోనే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టులను విస్తరించి, రాయలసీమ సాగునీటి కలను సాకారం చేసే దిశగా అహర్నిశలు కషి చేశారన్నారు. నేడు రాయలసీమలో ఏ ప్రాజెక్ట్ , రిజర్వాయర్ పేరు పలికినా ప్రజలకు గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు అన్నారు. రాయలసీమకు జీవనాడిలా మారిన ప్రతి నీటి వనరుకీ వీరిద్దరి ప్రణాళిక, పట్టుదల, పరిపాలనా దక్షతే పునాది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాగునీటి ప్రాజెక్టులపై చూపిన ప్రత్యేక శ్రద్ధ కారణంగా రాయలసీమలోని జలాశయాలు, చెరువులు అన్నీ జలకళతో ఉట్టిపడుతున్నాయన్నారు. రాయలసీమలోని 17 ప్రధాన రిజర్వాయర్లలో 86 శాతం, మధ్యస్థాయి రిజర్వాయర్లలో 67 శాతం, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో 53 శాతం నీరు నిల్వగా ఉందన్నారు. మొత్తం రాయలసీమ నీటి నిల్వ సామర్థ్యం 464 టీఎంసీలు కాగా, వాటిలో 366 టీఎంసీలు (79 శాతం) ప్రస్తుతం నిండుగా ఉన్నాయన్నారు. ఇది కూటమి ప్రభుత్వం తీసుకున్న సమర్థ నీటి నిర్వహణ చర్యలకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. హంద్రీనివా ప్రాజెక్ట్, రాయలసీమకు జీవనాడిగా పరిగణించదగ్గదని, 2019 నాటికే 3850 క్యూసెక్కుల సామర్థ్యం గల పంపులు సిద్ధంగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వ పాలనలో ఆ పంపులను వినియోగించకపోవడం వల్ల రాయలసీమ రైతులపై ద్రోహం చేయడం జరిగింద న్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో హంద్రీనివాకు కేవలం రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గారి నేతత్వంలోని కూటమి ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరంలోనే రూ.3880 కోట్లు ఖర్చు చేసిందన్నారు. అదేవిధంగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరన్నర కాలంలో రూ.3145 కోట్లు అదనంగా వెచ్చించి కష్ణమ్మ నీరు కుప్పం బ్రాంచ్ కెనాల్ చివరి మైలు వరకు, అలాగే మడకసిర బ్రాంచ్ కెనాల్ (490 కి.మీ) వరకు ప్రవహించేలా చేసి, రాయలసీమ రైతుల కలలను నెరవేర్చడం జరిగిందన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, గోరకల్లు రిజర్వాయర్, అవుకు రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వీటిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టి గోరకల్లు రిజర్వాయర్‌కు రూ.58.50 కోట్లు, అవుకు రిజర్వాయర్‌కు రూ.4.5 కోట్లు, అలగనూరుకి రూ.36 కోట్లు, తుంగభద్ర ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.54.42 కోట్లు మరియు శ్రీశైలం ప్లంజ్‌పూల్ మరమ్మతులకు రూ.203 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పింఛ ప్రాజెక్ట్ కొట్టుకుపోయి, దాని ప్రభావంతో అన్నమయ్య ప్రాజెక్ట్ విరిగి 39 మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు, అప్పటి ముఖ్యమంత్రి అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించలేకపోయారన్నారు. కానీ అధికారంలో లేని చంద్రబాబు నాయుడు స్వయంగా అక్కడికి వెళ్లి ప్రజలకు ధైర్యం చెప్పారని, ఇదే ప్రజానాయకత్వం అన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల భద్రతా పరిరక్షణ దిశగా కూటమి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందని, తుంగభద్ర ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయినప్పుడు కేవలం ఐదు రోజుల్లో కొత్త స్టాప్‌లాక్ గేట్ అమర్చడం, శ్రీశైలం ప్రాజెక్ట్ ప్లంజ్‌పూల్ మరమ్మతులకు రూ.203 కోట్లు కేటాయించడం అనేది తమ ప్రభుత్వం చురుకుదనం, బాధ్యతాయుత పరిపాలనకు సంకేతాలు అన్నారు. ఈ విధంగా రాయలసీమలోని ప్రతి సాగునీటి ప్రాజెక్ట్, రిజర్వాయర్ పునరుద్ధరించబడుచు న్నాయని, చెరువులు, ట్యాంకులు నిండిపోతున్నాయన్నారు. రైతులు రెండో పంట కూడా సాగు చేయగలుగుతు న్నారన్నారు. ఒకప్పుడు కరువు సీమగా పేరుపొందిన రాయలసీమ, ఈరోజు సస్యశ్యామల రత్నాల సీమగా మారే మార్గంలో ఉందన్నారు. గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో నిర్లక్ష్యాని గురైన అన్ని ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరంలోనే వేల కోట్ల పెట్టుబడులు పెట్టి, ప్రాజెక్టుల పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇది రాయలసీమ రైతుల జీవితాల్లో నీటి రూపంలో పునర్జీవాన్ని నింపిన చారిత్రాత్మక మార్పుగా నిలిచిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పై ప్రధాన ప్రతిపక్ష పార్టీ ప్రతినిధులు చేస్తున్న అసత్య ప్రచారాంలో ఏమాత్రం పసలేదని, వారి తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవరూ నమ్మరని మంత్రి పేర్కొన్నారు. ఆ పథకానికి సంబందించిన వాస్తవాలను ఆయన తెలియజేస్తూ శ్రీశైలం రిజర్వాయర్ నుంచి ఇప్పటికే 841 అడుగుల స్థాయివరకు గ్రావిటీ పద్ధతిలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా, ఎటువంటి లిఫ్టింగ్ అవసరం లేకుండా నీరు రాయలసీమకు వస్తోందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో 2020లో ప్రతిపాదించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మాత్రం 800 అడుగుల స్థాయి నుంచి మాత్రమే నీటిని లిఫ్ట్ చేసే విధంగా రూపుదిద్దుకుందన్నారు. ఆ స్థాయిలో లభించే నీటి పరిమాణం కేవలం 34 టీఎంసీలు మాత్రమేనని, అందులోనూ కష్ణా నది బోర్డు కేటాయించిన వాటా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు దక్కేది 66% అంటే కేవలం 22 టీఎంసీలు మాత్రమే అని ఆయన తెలిపారు. ఈ నీటిని కూడా ఇప్పటికే ఉన్న మాల్యాల (834 ఫీట్) మరియు ముచ్చుమర్రి లిఫ్టుల ద్వారా లభ్యమయ్యే నీటి సామర్థ్యంతోనే రాయలసీమకు అందించడం జరుగుతోందన్నారు. కాబట్టి రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ ద్వారా అదనంగా నీటి లబ్ధి పెద్దగా ఏమీ ఉండబోదని నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# రాయలసీమకు ద్రోహం చేసిందెవరు



**కర్నూలు :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా చేసిన ఒక్క ప్రకటన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మంటలు రేపింది. "రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నేనే చంద్రబాబుతో మాట్లాడి ఆపించాను" అని రేవంత్ చెప్పడమే ఆలస్యం.. ఏపీలో ప్రతిపక్ష వైసీపీ భగ్గుమంది. చంద్రబాబును 'రాయలసీమ ద్రోహి'గా చిత్రీకరిస్తూ ఆందోళనలకు దిగింది. అయితే, తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అసలు నిజాలను బయటపెట్టడంతో సీన్ రివర్స్ అయ్యింది. జగన్ హయాంలోనే ఈ ప్రాజెక్టు పనులు ఆగిపోయాయని ఆయన ఆధారాలతో సహా చూపించారు. ఈ పరస్పర విరుద్ధ ప్రకటనల నేపథ్యంలో అసలు రాయలసీమ ఎత్తిపోతలకు బ్రేకులు వేసింది ఎవరు? 2019-24 మధ్య ఏం జరిగింది? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ను ఇరకాటంలో పెట్టే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబుతో తనకు ఉన్న సాన్నిహిత్యాన్ని ప్రస్తావించారు. అక్రమ ప్రాజెక్టులను ఆపడంలో తాము సఫలమయ్యామని చెప్పే ప్రయత్నంలో రాయలసీమ ఎత్తిపోతల ప్రస్తావన తెచ్చారు. దీన్ని వైసీపీ అందిపుచ్చుకుంది. తెలంగాణ సీఎంకు తలొగ్గి చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, సీమ గొంతు కోశారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. పలు జిల్లాల్లో నిరసనలకు దిగారు.వైసీపీ ఆరోపణలు ఇలా ఉంటే.. హరీశ్ రావు మాత్రం తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో లెక్కలతో సహా వాస్తవాలను బయటపెట్టారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల కారణంగా జగన్ అధికారంలో ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఇప్పుడు కొత్తగా ఆపించింది ఏమీ లేదని, అసలు అక్కడ పనులే జరగడం లేదని తేల్చి చెప్పారు. ఇది పరోక్షంగా జగన్ హయాంలో జరిగిన వైఫల్యాన్ని ఎత్తిచూపినట్లయింది.రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచి, రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించాలని జగన్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం 2020లో జీవో 203ని విడుదల చేసింది. అయితే, దీనికి పర్యావరణ అనుమతులు లేవని తెలంగాణ ప్రభుత్వం అప్పట్లో ఎన్జీటీని ఆశ్రయించింది. విచారణ జరిపిన ఎన్జీటీ, పర్యావరణ అనుమతులు వచ్చే వరకు పనులు చేపట్టవద్దని స్టే ఇచ్చింది. జగన్ ప్రభుత్వం ఈ అనుమతులు సాధించడంలో విఫలమైంది. అంతేకాకుండా, ఎన్జీటీ ఆదేశాలను ధిక్కరించి పనులు చేశారన్న ఆరోపణలపై ఏపీ అధికారులకు కోర్టు ధికార నోటీసులు కూడా వచ్చాయి. ఫలితంగా, టెండర్లు పిలిచి కాంట్రాక్టర్ ను నియమించినా, క్షేత్రస్థాయిలో పనులు ముందుకు సాగలేదు. హరీశ్ రావు చెప్పిన పాయింట్ ఇదే. జగన్ హయాంలోనే చట్టపరమైన చిక్కులతో ప్రాజెక్టు స్తంభించిపోయింది.2024లో జగన్ ఓడిపోయారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. టీడీపీ వచ్చి ఏడాదిన్నరే అయింది. ఎన్జీటీ స్టే ఇంకా కొనసాగుతోంది. ఈ తరుణంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చంద్రబాబును ఇబ్బందికర పరిస్థితిలోకి నెట్టాయి. ఒకపక్క తెలంగాణతో సత్సంబంధాలు కోరుకుంటున్న చంద్రబాబు, మరోపక్క రాయలసీమ సెంటిమెంట్ ను విస్మరించలేరు. రేవంత్ వ్యాఖ్యలపై టీడీపీ నేతలు స్పందిస్తూ.. "మేము ప్రాజెక్టు ఆపేస్తామని ఎక్కడా చెప్పలేదు, చట్టపరమైన అనుమతులు తెచ్చుకుని కడతాం" అని కౌంటర్ ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణలో పొలిటికల్ మైలేజ్ కోసమే ఆ వ్యాఖ్యలు చేశారని టీడీపీ వాదన.వాస్తవాలను పరిశీలిస్తే.. ఇక్కడ ఎవరూ పూర్తిగా రైట్ కాదు. ప్రాజెక్టును ఆర్భాటంగా ప్రకటించినా, పర్యావరణ అనుమతులు సాధించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైంది. చట్టపరంగా బలమైన అడుగులు వేయలేకపోవడం వల్లే ప్రాజెక్టు ఎన్జీటీ స్టేలో చిక్కుకుంది. కాబట్టి పనులు ఆగిపోవడానికి ప్రధాన కారణం జగన్ ప్రభుత్వ వైఫల్యమే. రేవంత్ రెడ్డి 'నేను చెప్తే బాబు ఆపారు' అని అంటుంటే.. చంద్రబాబు ప్రభుత్వం నుండి గట్టి కౌంటర్ రాకపోవడం సీమ ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. కేసీఆర్ ను కార్నర్ చేయడానికి రేవంత్ వాడిన అస్త్రం.. పక్క రాష్ట్రంలో మంటలు రేపింది. అక్కడ పనులు జరగడం లేదని తెలిసీ, తానే ఆపించానని చెప్పుకోవడం పూర్తిగా రాజకీయ ఎత్తుగడ.అసలు విషయం ఏంటంటే.. ప్రస్తుతం రాయలసీమ ఎత్తిపోతల పనులు జరగడం లేదు. అవి జగన్ హయాంలోనే ఎన్జీటీ కేసుల వల్ల ఆగిపోయాయి. ఇప్పుడు కొత్తగా చంద్రబాబు ఆపిందేమీ లేదు, రేవంత్ ఆపించిందీ ఏమీ లేదు. కానీ, ఇద్దరు సీఎంల మధ్య ఉన్న దోస్తీని అడ్డం పెట్టుకుని వైసీపీ రాజకీయం చేస్తుంటే, గతాన్ని గుర్తు చేస్తూ హరీశ్ రావు వాస్తవాలను బయటపెట్టారు. అంతిమంగా రాజకీయ నాయకుల మాటల యుద్ధంలో రాయలసీమ నీటి హక్కులు పక్కదారి పడుతున్నాయన్నది చేదు నిజం.

# మళ్లీ రేసులోకి ధర్మాన

**శ్రీకాకుళం :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత సీనియర్ రాజకీయ నాయకుల్లో ఒకరిగా ధర్మాన ప్రసాదరావు కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన రాజకీయ జీవితం దశాబ్దాల పాటు సాగింది. కాంగ్రెస్ పార్టీ లో దీర్ఘకాలం పనిచేసిన ఆయన, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో మరింత బలమైన నాయకుడిగా ఎదిగారు. 1989లో తొలిసారి శాసనసభలో అడుగుపెట్టిన ధర్మాన, అదే సమయంలో మంత్రి పదవిని కూడా దక్కించుకున్నారు. అప్పటి నుంచి కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ 2014 వరకు కీలక బాధ్యతలు నిర్వహించారు.రాష్ట్ర విభజన తరువాత రాజకీయ పరిస్థితులు మారాయి. అనుకోని పరిణామాల మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ధర్మాన ప్రసాదరావు. కాంగ్రెస్‌లో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకించినా, తర్వాత అదే నేత ఆధ్వర్యంలో పని చేయాల్సి వచ్చింది. పార్టీ మారిన తర్వాత కూడా ఆయన రాజకీయ అనుభవం కారణంగా వైసీపీలో ప్రాధాన్యం దక్కింది. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన పార్టీ నుంచి బయటకు వస్తారన్న ప్రచారం సాగింది. దానికి అనుగుణంగా దాదాపు ఏడాది పాటు ఆయన రాజకీయంగా మౌనంగా ఉండిపోయారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు.ఇటీవల మాత్రం ధర్మాన మళ్లీ యాక్టివ్‌గా మారారు. ఈ మార్పు వెనుక కుమారుడి రాజకీయ భవిష్యత్తే ప్రధాన కారణమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఆయన కుమారుడు రామ్ మనోహర్ నాయుడు కు సరైన రాజకీయ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ధర్మాన మళ్లీ రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి, ధర్మాన ప్రసాదరావుకు కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలు చర్చనీయాంశంగా మారాయి.ఈ పరిణామాల మధ్య ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ( చేసిన వ్యాఖ్యలు రాజకీయ వేడిని పెంచాయి. ఆయన ధర్మాన సోదరులపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, పార్టీని నాశనం చేస్తున్నారంటూ బహిరంగంగా విమర్శించారు. తన పరాజయాల వెనుక కొన్ని రాజకీయ కుటుంబాల పాత్ర ఉందని కూడా పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేస్తూ, ధర్మాన కుటుంబాన్ని నమ్మవద్దని కోరిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈ వ్యాఖ్యల అనంతరం దువ్వాడ శ్రీనివాస్ పార్టీ నుంచి సస్పెండ్ కావడం గమనార్హం.ఇప్పుడు అదే సమయంలో ధర్మాన ప్రసాదరావుకు మరింత ప్రాధాన్యం పెరగడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా లో ధర్మాన కుటుంబానికి ఉన్న పట్టు దృష్ట్యా, జగన్ వారి సేవలను వినియోగించుకోవాలని భావిస్తున్నారని సమాచారం. తాడేపల్లి కేంద్ర కార్యాలయం బాధ్యతలను ధర్మానకు అప్పగించే ఆలోచన కూడా ఉందని తెలుస్తోంది. ఇప్పటివరకు విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి (, వైవి సుబ్బారెడ్డి వంటి నేతలపై ఆధారపడిన జగన్, ఇకపై పార్టీ బలోపేతం కోసం సీనియర్ నాయకులను ముందుకు తెచ్చే వ్యూహం రచిస్తున్నట్లు కనిపిస్తోంది.ఈ పరిణామాలన్నీ దువ్వాడ శ్రీనివాస్ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలు చూస్తే, ధర్మాన ప్రసాదరావుకు ఇచ్చే ప్రాధాన్యం ద్వారా పార్టీలో కొత్త సమీకరణాలు మొదలవుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఏ చిన్న పొరపాటుకు తావివ్వొద్దు

-మొదటిపేజీ తరువాయి

రిలయెన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయి. ఏ చిన్న పొరపాటు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి. 2025లో అంతా కలిసి టీమ్ వర్క్ చేశాం... ఫలితాలు వచ్చాయి. విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశాం. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించాం. రూ. 4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 3.70కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. విద్యుత్ రంగంలో మనం చేసిన కషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయి. విద్యుత్ రంగంతోపాటు... వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయి. దావోస్ సదస్సుకు వెళ్లాం ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగాం... విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగాం. గూగుల్ సెంటర్ ఏపీకి తీసుకురావడానికి లోకేష్ కషి చేశారు. సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలి. సమావేశంలో సీఎస్ విజయానంద్, మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, నారాయణ, టీజీ భరత్, కందులు దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

-మొదటిపేజీ తరువాయి

మోర్ క్రాప్" నుంచి "పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్" దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 2030 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి,నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్ మరియు అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకరమని వివరించారు. హెక్టారుకు రూ.40,000 వరకు మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతోందని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు 55 శాతం, ఇతర రైతులకు 45 శాతం సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై "క్యూఆర్" ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతును ఎప్పుడూ భరోసాగా నిలబెడతామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణగా నిలుస్తుంది. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న సమీకరణాలు

**విశాఖపట్టణం :** ఉత్తరాంధ్రలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. ఎయిర్పోర్ట్లో ట్రయల్ రన్ కూడా పూర్తయింది. జూన్ లో విమానాశ్రయాన్ని ప్రారంభించి.. జూలై నుంచి విమాన రాకపోకలు మొదలయ్యేలా చూడనున్నారు. ఎయిర్పోర్ట్ తో ఉత్తరాంధ్ర స్వరూపమే మారనుంది. అయితే ఇప్పుడు ఏపీలోనే భోగాపురం నియోజకవర్గం ఎంతో ప్రాధాన్యత కలిగిన రాజకీయ ప్రాంతం. అందుకే అక్కడ పట్టు కోసం అన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నాలు చేస్తాయి. ప్రస్తుతం ఇక్కడ జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో ఈ స్థానం టిడిపి తీసుకుంటుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. భోగాపురం లాంటి ప్రాంతంలో అధికార పార్టీ ముద్రగా చూపాలన్నది టిడిపి నుంచి వస్తున్న అభిప్రాయం. పైగా ఈ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి క్షేత్రస్థాయిలో పట్టున్న ప్రాంతం. అందుకే వచ్చే ఎన్నికల్లో జనసేన ను తప్పించి.. తిరిగి టిడిపికి ఈ స్థానం కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది.భోగాపురం ఎయిర్పోర్ట్ కు అనుబంధంగా పర్యాటక ప్రాజెక్టులు సైతం రానున్నాయి. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 500 ఎకరాల భూమిని రిజర్వు కూడా చేసింది. మొన్నటి ఎన్నికల్లో నెల్లిమర్ల నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించారు. అయితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ బలంగా ఉంది. కానీ రాష్ట్రస్థాయిలో కుదిరిన పొత్తుల వల్ల ఈ స్థానాన్ని జనసేనకు కేటాయించాల్సి వచ్చింది. అయితే భోగాపురం ఎయిర్పోర్ట్ తో ఉత్తరాంధ్ర కేంద్రంగా ఈ నియోజకవర్గం మారనుంది. అందుకే ఎంత మాత్రం ఈ నియోజకవర్గాన్ని వదిలి పెట్టేందుకు తెలుగుదేశం పార్టీ అంగీకరించదన్న టాక్ నడుస్తోంది. పైగా జనసేన ఎమ్మెల్యే పై అనేక రకాల ఆరోపణలు వస్తున్నాయి. కూటమి శ్రేణులను సమన్వయం చేసుకోలేకపోతున్నారన్న విమర్శ ఉంది. పైగా ఇక్కడ తెలుగుదేశం పార్టీ బలంగా ఉండడం.. జనసేన ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో ఒక రకమైన గందరగోళం ఉంది. అందుకే ఈ నియోజకవర్గాన్ని టిడిపికి విడిచిపెట్టి.. మరో నియోజకవర్గాన్ని జనసేన ఎంచుకుంటుందన్న టాక్ కూడా నడుస్తోంది.మరోవైపు వచ్చే ఎన్నికల్లో ఇక్కడ నుంచి టిడిపి అభ్యర్థిగా అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు పోటీ చేస్తారన్న ప్రచారం కూడా ఉంది. విజయనగరం అసెంబ్లీ స్థానాన్ని జనసేనకు విడిచిపెడతారని.. ఇక్కడ మాత్రం టిడిపి తీసుకుంటుందన్న టాక్ నడుస్తోంది. జనసేనకు ఇప్పటికే పాలవలస యశస్విని అనే మహిళ నేత నాయకురాలిగా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో విజయనగరం అసెంబ్లీ టికెట్ ఆశించారు. అయితే కూటమి అధికారంలోకి రావడంతో ఆమె తూర్పు కాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పదవి వరించింది. అయితే ఈసారి తూర్పు కాపు సామాజిక వర్గానికి విజయనగరంలో ప్రాధాన్యం ఇవ్వాలని చూస్తోంది కూటమి. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. తూర్పు కాపు సామాజిక వర్గాన్ని తెరపైకి తెస్తోంది. అందుకు ధీటుగా కూటమి జనసేనకు టికెట్ ఇచ్చి.. తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన యశస్వినికి అవకాశం ఇస్తారని తెగ ప్రచారం జరుగుతుంది. అయితే నెల్లిమర్ల వెళ్లేందుకు అదితి గజపతిరాజు ఒప్పుకుంటారా? ఈ ప్రచారంలో నిజం ఎంత ఉంది? అనేది త్వరలో తెలుస్తుంది.

## క్రెడిట్ వార్.....

**విజయనగరం :** భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అంశం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఎయిర్‌పోర్ట్ క్రెడిట్ ఎవరికి దక్కాలనే విషయంపై టీడీపీ , వైసీపీ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఈ ప్రాజెక్ట్ ఎక్కువగా ముందుకు వెళ్లిందని వైసీపీ నేతలు చెబుతున్నారు. అనుమతులు, కోర్టు వివాదాల పరిష్కారం, భూసేకరణ, శంకుస్థాపన అన్నీ తమ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని వారు గుర్తు చేస్తున్నారు. దాదాపు 80 శాతం పనులు అప్పుడే పూర్తయ్యాయని వైసీపీ వాదన.దీనికి టీడీపీ తీవ్రంగా స్పందిస్తోంది. ఒకప్పుడు జగన్ విపక్ష నేతగా ఉన్న సమయంలో భోగాపురంలో ఎయిర్‌పోర్ట్ అవసరమా అని ప్రశ్నించిన వీడియోలను బయటకు తీసి, అదే మీ అభివృద్ధి దృష్టికోణమా అంటూ కౌంటర్లు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాజకీయ వేడి పెరుగుతున్నప్పటికీ, ప్రాజెక్ట్ మాత్రం కీలక దశకు చేరుకుంది.ఇదిలా ఉండగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన వ్యాఖ్యలు ప్రాజెక్ట్‌కు కొత్త ఉత్సాహం ఇచ్చాయి. ఢిల్లీ నుంచి వాణిజ్య విమానంలో నేరుగా భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయి ట్రయల్ రన్ విజయవంతం కావడం గర్వకారణమని ఆయన తెలిపారు. ఎయిర్ ఇండియా (సహకారంతో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో తొలి విమానం దిగడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఈ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం కూడా విశేషమని పేర్కొన్నారు.భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి అనుమతులు 2016లోనే అప్పటి సివిల్ ఏవియేషన్ మంత్రి అశోక్ గజపతి రాజు తెచ్చారని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 18 నెలలుగా నిరంతర సమీక్షలతో పనులను వేగవంతం చేశామని చెప్పారు. డిసెంబర్ నాటికి పూర్తి చేయాల్సిన పనులను ఆరు నెలలు ముందుగానే పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. ఎల్ అండ్ టీ , జీఎంఆర్, డీజీసీఏ ( అధికారులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. భూములు ఇచ్చి సహకరించిన స్థానిక రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర ప్రాంతానికి వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్‌గా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పుడు శంషాబాద్ఎయిర్‌పోర్ట్‌పై వచ్చిన విమర్శలకు ఇదే సమాధానమని అన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల భవిష్యత్ ఈ ఎయిర్‌పోర్ట్‌తో మారుతుందని చెప్పారు. టూరిజం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని అంచనా వేశారు.

# గంజాయి మహమ్మారితో సమాజానికి ముప్పు

**-యుటిఎఫ్ కరపత్రాల ఆవిష్కరణలో అర్బన్ సీఐ ఎస్.లింగప్ప**

**బద్వేల్ జనవరి 6 (ప్రజా జ్యోతి న్యూస్) :** గంజాయి మహమ్మారి సమాజానికి తీవ్ర ముప్పు అని, దానిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్రను పోషించాలని బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.లింగప్ప పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం బద్వేలు లోని అర్బన్ పోలీస్ స్టేషన్లో యుటిఎఫ్ రూపొందించిన బావి భారత పౌరులను గంజాయి బారి నుండి కాపాడుకుందాం అనే కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాప కింద నీరులా విస్తరిస్తున్న గంజాయితో సమాజానికి తీవ్రమైన ముప్పు వాటిల్లనున్నదని, దాని బారి నుండి విద్యార్థులను, యువతను కాపాడటం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును రక్షించుకుందామంటూ సామాజిక ఉద్యమం పేరుతో యుటిఎఫ్ కరపత్రాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. సమస్యలను, ఒత్తిడిలను అధిగమించలేకపోవడం పోటీని తట్టుకోలేకపోవడం, కుటుంబాలలో భావోద్రేకాలను పంచు కునే స్వేచ్ఛ లేకపోవడం, ఆన్లైన్ గేమ్స్, సోషల్ మీడియా వ్యసనం, సైబర్ ప్రభావం వల్ల విద్యార్థులు, యువత ప్రత్యేక ఆనందం పేరుతో గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి నిరోధానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా దాని ప్రభావం రోజురోజుకు పెరగడమే కాకుండా ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలను సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి ఎంతోమంది యువకుల జీవితాలలో చీకటిని నింపి, వారి జీవితాలను నాశనం చేస్తున్నదన్నారు. గంజాయి వల్ల యువత విచక్షణ కోల్పోవడమే కాకుండా, సహనాన్ని కోల్పోయి సంఘ విద్రోహ శక్తులుగా మారిపోతున్నారన్నారు. విద్యార్థులు, యువత గంజాయి లాంటి మారక ద్రవ్యాల వైపు వెళ్లకుండా చైతన్య పరచడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ గంజాయి ప్రభావం రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నదన్నారు. ఒకప్పుడు ఎక్కడో చాటు మాటుగా సాగిన గంజాయి ప్రయాణం నేడు పాఠశాల పరిసరాల వరకు వచ్చి చేరిందన్నారు. విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గతంలో సిగరెట్ రూపంలో మాత్రమే లభించే గంజాయి నేడు చ్లాట్స్, బిస్కెట్స్ రూపంలో పాఠశాలలు, కళాశాలల వద్ద దొరకడం తీవ్రమైన ప్రమాదానికి సంకేతమన్నారు. విద్యార్థులను, యువతను టార్గెట్ చేసి తమ సామ్రాజ్యాన్ని మరింత విస్తరించే పనిలో గంజాయి ముఠాలు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. గంజాయిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై గంజాయి మాఫియా దాడులకు తెగబడిన సంఘటనలు సైతం గతంలో రాష్ట్రంలో చోటు చేసుకున్నాయన్నారు. వీటిని నిరోధించడం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. గంజాయి వల్ల ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా గంజాయి నిరోధానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గంజాయి మాఫియా ఆగడాలను అరికట్టేందుకు వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గంజాయి మాఫియా పై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ అవగాహన క్యాంపులను నిర్వహించాలని వారు కోరారు. మెడికల్ క్యాంపులను తరచూ నిర్వహిస్తూ గంజాయికి బానిసలైన వారిని గుర్తించి తగిన చికిత్స ఇప్పించే బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గంజాయి నిరోధానికి యుటిఎఫ్ తన వంతు పాత్రను పోషిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, బద్వేలు మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, సహాధ్యక్షులు వై.రామయ్య, గోపవరం మండల ప్రధాన కార్యదర్శి ఎం.రామచంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం.నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# నా మద్దతు టిడిపికే, మా నాయకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**విలేకరుల సమావేశంలో ఊటుకూరు ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున..**

**వరికుంటపాడు (వింజమూరు) జనవరి 6 (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** నన్ను ఎవరు తీసుకువెళ్లలేదని, నేను ఇంటి వద్ద క్షేమంగా ఉన్నానని, ఊటుకూరు ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఎంపీపీ హైమావతి, ఎంపీటీసీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గవ్వల మల్లికార్జున మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పార్టీ కార్యాలయంలో కలిసి మా గ్రామమైన తూర్పుపాడు వెళుతున్న క్రమంలో ఊటుకూరు సమీపంలో నన్ను కొంతమంది వైసీపీ నాయకులు అటకాయించి, తీసుకువెళ్లారని, నా ద్విచక్ర వాహనం కూడా అక్కడే వదలడం జరిగిందని, ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో ఈ కిడ్నాప్ జరిగినట్లు నేను గ్రహించానని, అప్పటినుండి మా కుటుంబ సభ్యులు అన్నదమ్ములు ఆందోళనతో ఉన్నారని, ఈ విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి వింజమూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. అప్పటినుండి పోలీసులు గాలిస్తున్నారని, ఎంపీపీ ఎన్నిక నే పధ్యంలో సోమవారం 5వ తేదీ నన్ను ప్రత్యేక వాహనంలో వైసిపి నాయకులు తీసుకురావడం జరిగిందని, వారి బందీ లో ఉన్న నన్ను తహసిల్దార్ కార్యాలయము గేటు సమీపంలో మా అన్నదమ్ములు వచ్చి నన్ను తీసుకువెళ్లారే తప్ప నన్ను ఎవరు కిడ్నాప్ చేయలేదని, నన్ను తీసుకువెళుతున్న క్రమంలో, ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి పెద్దగా కేకలు వేయడంతో, అక్కడే ఉన్న మీడియా వీడియోను తీసి వైరల్ చేసిందని, నేను భయపడి ఓటింగ్ లో పాల్గొనకుండా ఇంటికి వెళ్లడం జరిగిందన్నారు. నేను వైసీపీ పార్టీ తరపున ఎంపీటీసీగా గెలిచినప్పటికీ, నాకు తగిన ప్రాధాన్యత గుర్తింపు ఇవ్వని నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షమ పథకాలకు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేస్తున్న ప్రజాసేవకు ఆకర్షితుడై, ఊటుకూరు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీన ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ సమక్షంలో తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. ఆనాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ ఊటుకూరు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ హైమావతి ఆధ్వర్యంలో ఊటుకూరు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇందులో ఎలాంటి ప్రలోభాలు లేవని, మీడియాలో జరుగుతున్న ప్రసారాన్ని చూసి స్వయంగా మా ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీ హైమావతి , స్థానిక నాయకులతో, కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, బసిరెడ్డి సుమలత, ఎంపీటీసీ సభ్యులు, కాటం ప్రసన్న, సాధం మౌనిక, పల్లా పురుషోత్తం, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, అంకి పెద్దన్న, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వసంతరావు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసుల యాదవ్, కే. శ్రీనివాసులు నాయుడు, గవ్వల సుందరయ్య, గవ్వల రాము, తదితరులు ఉన్నారు





# ఘనంగా కిసాన్ మేళా నిర్వహణ..

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబిక లక్ష్మనారాయణ,ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ,**

**అనంతపురం, జనవరి 06(ప్రజాజ్యోతి ప్రతినిధి) :** బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట వద్దనున్న ఆచార్య ఎన్.జీ.రంగా విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం మరియు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సంయుక్తంగా మెట్ట వ్యవసాయం - ఆధునిక పద్ధతులు అంశంపైన కిసాన్ మేళా - 2026ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షురాలిగా శింగనమల శాసన సభ్యురాలు శ్రావణి శ్రీ వ్యవహరించగా.. ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మనారాయణ, విశిష్ట అతిథిగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ, కార్మిక సంక్షమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు నుండి పరిశోధన సంచాలకులు డా. పివి.సత్యనారాయణ, విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివనారాయణ, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ లు, వివిధ పరిశోధనా స్థానాల శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మనారాయణ మాట్లాడుతూ రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానం గత 60 సంవత్సరాలుగా జిల్లా రైతులకు చేస్తున్న సేవలు గురించి గుర్తు చేశారు. అలానే వ్యవసాయ విశ్వవిద్యాలయంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కిసాన్ మేళాతో సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చిందన్నారు. మార్కెట్ సౌకర్యం సర్టిఫైట్లు గిట్టుబాటు ధర , డ్రోన్ టెక్నాలజీ, లాంటివన్నీ రైతులకు త్వరగా అందించేలా కృషి చేయాలన్నారు. కరువు సీమలో కూడా అన్ని రకాల వెజిటబుల్స్, పండ్లు పండించేందుకు జిల్లా నేల అనుమవైనదని, కాశ్మీర్ లో పండే యాపిల్ కూడా జిల్లాలో సాగు మొదలైందని, ఇది శుభపరిణామం అన్నారు. ఆధునిక పనిముట్లని ఉపయోగించుకుని, కొత్త టెక్నాలజీని వాడుకుని రైతులు సాంకేతికంగా ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలన్నారు ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ ఈ కిసాన్ మేళా - 2026 జిల్లాలో జరుగుతోందని, రైతులకు ఇది ఎంతో ఉపయోగం అని పేర్కొన్నారు. రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పడి 60 ఏళ్లు అవుతోందని, వ్యవసాయ పరిశోధనల్లో రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానం కీలకమైన పాత్ర పోషించిందన్నారు. ఈ కిసాన్ మేళాలో వివిధ కంపెనీలు పాల్గొనడం జరిగిందని, శాస్త్రవేత్తల సూచనలు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. పంట ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు, పంటల స్థిరత్వాన్ని పెంచేందుకు అనువైన డ్రిప్ సిస్టమ్‌లు, మల్చింగ్ పద్ధతులు, క్లైమేట్ స్మార్ట్ వ్యవసాయం, డ్రోన్ ఆధారిత పద్ధతులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో వ్యవసాయ పరిశోధన స్థానం ఉండటం మండల రైతులకు, జిల్లా రైతులకు ఎంతో అదృష్టమని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ మరియు అనుబంధ రంగాల పథకాల గురించి తెలియజేశారు. కిసాన్ మేళా సందర్భంగా ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శనలు, విశ్వవిద్యాలయ రంగ ప్రయోగాల ఫలితాలు మరియు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. రైతులకు అనువైన పంటల ఎంపిక, మట్టినాణ్యత మెరుగుదల చర్యలపై చర్చ గోష్టి (అత్వతీఖవీఅశీఅ ంవంంఱశీఅం) నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతు సంఘ ప్రతినిధులు, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కిసాన్ మేళా ద్వారా రైతులు సరికొత్త సాంకేతికతలను అవగాహన చేసుకొని వాటిని తమ పొలాల్లో అమలుచేసి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించాలి అని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. కిసాన్ మేళా యొక్క ప్రాముఖ్యత, రైతులు ఈ యొక్క కిసాన్ మేళాను తప్పనిసరిగా ప్రతి సంవత్సరం ఉపయోగించుకొని వ్యవసాయంలో సాంకేతికతను అవలంబించుకోవాలని గుర్తు చేశారు. అలాగే ఈ పరిశోధన స్థానం నుంచి విడుదలైన వంగడాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులతో చర్చా గోష్టి నిర్వహించారు. వారి దగ్గర నుండి సమస్యలు తెలుసుకొని, వాటికి వెంటనే సమాధానాలు రానున్న సంవత్సరానికి, చేపట్ట వలసిన ప్రణాళిక రూపొందించుకుంటాము అని డాక్టర్ విజయ శంకర్ బాబూ తెలిపారు. పరిశోధనా సంచాలకులు డాక్టర్ పివి సత్య నారాయణ మాట్లాడుతూ రానున్న కాలంలో యంత్రికరణ విషయంలో రైతులు అందరూ ఆసక్తి చూపించి వ్యవసాయ ముందు అడుగులు వేయాలని తెలిపారు. విస్తరణ సంచాలకులు డా. జి.శివ నారాయణ మాట్లాడుతూ రైతులు అందరూ కృషి విజ్ఞాన కేంద్రాలని, ఏరువాక కేంద్రాలని తప్పని సరిగా వినియోగించుకొని సాంకేతికతను ఎప్పటికీ అపుడు అప్డేట్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 2000 మంది రైతులు, వివిధ వ్యవసాయ, పురుగు మందుల కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.రవి, సత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, ఆత్మ డైరక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, వివిధ అనుబంధ రంగాలు అధిపతులు, పాల్గొన్నారు.





# గర్భిణీలకు,బాలింతలకు కిల్కారి వాయిస్ కాల్ సేవలు వరం!

**గౌరీదేవిపేట పి.హెచ్.సి వైద్య అధికారులు డా.దేవినాగ్,డా.శ్రీదేవి**

**మెరుగైన ఆరోగ్యం...కిల్కారి లక్ష్యం.**

**కిల్కారి సేవల ద్వారా విస్తృత అవగాహన**

**కిల్కారి సేవలపై మార్గనిర్దేశనం**



**ఎటపాక,జనవరి 06 (ప్రజాజ్యోతి):** గర్భిణీ మహిళలు మరియు బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఃకిల్కారిః వాయిస్ కాల్ సేవలు ఒక వరం లాంటివని గౌరీదేవిపేట పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ దేవినాగ్,డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు.మంగళవారం ఃఆశ డేః పురస్కరించుకుని ఎటపాక మండలం గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా వైద్యులు మాట్లాడుతూ,కిల్కారి పథకం కింద గర్భధారణ నాలుగవ నెల నుంచి బిడ్డకు ఏడాది వయస్సు వచ్చే వరకు అవసరమైన ఆరోగ్య సూచనలను ఉచిత వాయిస్ కాల్ ద్వారా అందిస్తారని తెలిపారు.911600403660 నంబర్ నుండి ఈ కాల్స్ వస్తాయని,వీటితో పాటు రీడయల్ కోసం 14423 లేదా 1800 532 1255 (టోల్ ఫ్రీ) నంబర్లను ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లలో సేవ్ చేసుకోవాలని సూచించారు.ఆశ కార్యకర్తల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఃమొబైల్ అకాడమీః శిక్షణ ఎంతో దోహదపడుతుందని వారు తెలిపారు.14424 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా ఆశా సిబ్బంది ఆరోగ్య సంబంధిత అంశాలపై తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని వివరించారు.కార్యక్రమంలో భాగంగా ఏఎన్ఎంలకు మొబైల్ డివైజ్‌లను,ఆశ కార్యకర్తలకు కొత్త మొబైల్ సిమ్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరీదేవిపేట పి.హెచ్.సి పరిధిలోని ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షతంగా గమ్యం చేరండి

**- ఎస్ఐ ధనుంజయుడు**

**37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా అవగాహనా ర్యాలీ**




**దువ్వూరు,జనవరి 06 ( ప్రజా జ్యోతి ) :** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు 37 వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా దువ్వూరు మండల కేంద్రంలో మంగళవారం దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు మరియు తమ సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతా నిబంధనల ప్రాధాన్యత వివరిస్తూ కళాశాల విద్యార్థుల భాగస్వామ్యంతో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. దువ్వూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులచే అవగాహనా ర్యాలీతో పాటు, దువ్వూరు మూడు రోడ్ల కూడలిలో మానవహారం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు.ఈ విచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలియజేశారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలని పోలీస్ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహమ్మద్ సమీర్ వల్లిమ్మ వేడుకలో పాల్గొన్న మాజీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి, జనవరి 06 ప్రజా జ్యోతి :** వాయిద్ కుమారుడు మహమ్మద్ సమీర్ వల్లిమ్మ వేడుకలలో రాజా రాణి మహల్ ఫంక్షన్ హాల్ నందు మాజీ చైర్మన్ చంద్ర శేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, లక్కిరెడ్డిపల్లి బూత్ నెంబర్ 15 సయ్యద్ ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రామలింగాయపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు



**తుగ్గలి జనవరి 6 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని రామలింగాయపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కంది పంట వేసిన రైతులు రైతు సేవా కేంద్రం నందు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతున్నది.మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ రైతులు కందుల మద్దతు ధర ఎనిమిది వేల రూపాయలకు రైతు సేవ కేంద్రాల్లో మొదటగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను ఎకరాకు 5 క్వింటాలు తీసుకుంటుందని ఏవో సురేష్ బాబు తెలిపారు. పంట నమోదు తప్పనిసరి ముందుగా జల్లెడ వేసి తేమ శాతము 12 లోపల ఉండే విధంగా మరియు డిసిఎంఎస్ మరియు సెంట్రల్ వేర్హౌస్ వారి నాంసప్రకారము రైతులు కందులను బాగా క్వాలిటీ గా ఉంచవలెను అని సురేష్ బాబు తెలియజేస్తూ కందులు కొనుగోలు ఏపీ మార్కెట్ అనే సంస్థ చూసుకుంటుందని అలాగే గ్రామాల్లో డీసీఎంఎస్ పత్తికొండ వారు చూస్తారని తెలియజేశారు డీసీఎంఎస్ పత్తికొండ వారి మొబైల్ నెంబరు 9652 020028, 9848357637

# ప్రభుత్వ భూముల కబ్జాలు తక్షణమే నిలిపివేయాలి

కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**రామాపురం జనవరి 06 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గోపగుడిపల్లి గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 628 లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సిపిఐ రామపురం మండల సహాయ కార్యదర్శి కత్తి సురేంద్ర లు పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూప్రభుత్వానికి చెందిన విలువైన భూములను కొందరు స్వార్థపరులు అక్రమం,గా కబ్జా చేస్తూ, ప్రజల హక్కులను కాలరాస్తున్నారు. రెవెన్యూ రికార్డులను వక్రీకరించడం, అధికారుల నిర్లక్ష్యన్ని ఆసరాగా చేసుకోవడం ద్వారా ప్రభుత్వ భూములను తమ సొంత ఆస్తులుగా మార్చుకునే ప్రయత్నాలు తీవ్రంగా కొనసాగుతున్నాయి. ఇది ప్రజాధన దోపిడీకి సమానం.ప్రభుత్వ భూములు పేదలకూ, ప్రజాప్రయోజనాలకూవినియోగించాల్సినవే తప్ప, అక్రమ కబ్జాదారుల లాభాల కోసం కాదని స్పష్టంగా తెలియజేస్తున్నాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్లుతెరిచి, క్షత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, అక్రమ కబ్జాలను తక్షణమే తొలగించాలి.అక్రమంగా ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, వారికి సహకరించిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలి. డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# నాణ్యమైన విద్యుత్ అందించడమే' కరెంటోళ్ల జనం బాట' లక్ష్యం



**తుగ్గలి జనవరి 6 (ప్రజా జ్యోతి) :** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించడమే 'కరెంటోళ్ళ జన బాట' కార్యక్రమ లక్ష్యం అని ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం , తుగ్గలి మండల పరిధిలోని గిరిగెట్ల గ్రామంలో విద్యుత్ సిబ్బంది ఇంటింటికీ తిరిగి విద్యుత్ వినియోగదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం, విద్యుత్ కనెక్షన్ సమస్యలు, బిల్లుల వివాదాలు, విద్యుత్ భద్రత, ప్రమాదాల నివారణ, డిజిటల్ చెల్లింపులు వంటి అంశాలపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం డిఇఇ మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ కనెక్షన్, విద్యుత్ భద్రత, ప్రమాదాల నివారణ సమస్యలను క్షత్రస్థాయిలో క్షణ్ణంగా పరిశీలించాం అని, సమస్యలను గుర్తించామని పేర్కొన్నారు. మిగిలిన వాటికి నిర్దేశిత గడువులోగా పరిష్కార మార్గం చూపించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ భూముల్ని పరిశీలించి, విద్యుత్ వాడకంపై రైతులను అడిగి తెలుసుకున్నారు. పొలాల వద్ద స్టాటర్లు, ఎర్తింగ్ భద్రతకు తగిన జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది ప్రతి మంగళ, శుక్రవారం నిర్దేశిత గ్రామాలు, పట్టణ వార్డుల పరిశీలన, 11_వి, ఎల్‌టి, వ్యవసాయ విద్యుత్ లైన్ల పరిశీలన, కిందకు వేలాడే విద్యుత్ తీగలను సరిచేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి మార్పు చేయించడం, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెల ఎత్తును పెంచడం, లేదా ఫినిషింగ్ ఏర్పాటు చేయడం, పాఠశాలలు, అంగన్వాడీ ప్రాంగణాలపై ప్రత్యేక దృష్టి, విద్యుత్ సమస్యల గుర్తింపు, రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం, విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించడం, నిరంతరం విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి నాణ్యమైన విద్యుత్ అందించడమే 'కరెంటోళ్ళ జన బాట' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలు స్వయంగా తెలుసుకోవడానికి కార్యక్రమం చేపట్టినట్లు కూడా ఆయన చెప్పారు. కార్యక్రమంలో డిఇఇ , ఎఇ , సీనియర్ అసిస్టెంట్ , లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలవరం స్ట్రక్చర్ వాల్యూ నగదు జమపై కూనవరం టీడీపీ నేతలు చింతూరు ఐటీడీఏ పీఓకు వినతి

సమస్యలపై సానుకూలంగా స్పందించిన పీఓ శుభం నొక్వాల్

సంక్రాంతి లోపే నగదు జమకు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు విజ్ఞప్తి



**కూనవరం,జనవరి 06 (ప్రజాజ్యోతి):** పోలవరం ప్రాజెక్టు ముంపు పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలకు స్ట్రక్చర్ వాల్యూ నగదు ఇప్పటికీ జమ కాకపోవడంతో కూనవరం మండలానికి చెందిన సుమారు 200 మంది గ్రామస్తులు మంగళవారం చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని శుభం నొక్వాల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి కూనవరం మండల టీడీపీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి మడకం చిన్నిబట్టు భాస్కర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు సోడే ముత్తయ్య, బూత్ ఇన్‌చార్జి తదితరులు నాయకత్వం వహించారు.కుళ్లపాడు, టేకు బాకా, కూనవరం, టేకుల బోరు, పంద్రాజుపల్లి గ్రామాలకు చెందిన బాధితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎడవల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ, పోలవరం ముంపు పరిధిలోని నలభై ఒక పాయింట్ పదిహేను స్థాయిలో ఉన్న గ్రామాలకు చెందిన అర్హులైన పలువురికి వివిధ కారణాల వల్ల స్ట్రక్చర్ వాల్యూ నగదు జమ కాలేదని అధికా రుల దృష్టికి తీసుకెళ్లారు.అలాగే పునరావాస అర్హుల జాబితాలో కొంతమంది అర్హుల పేర్లు లేకపోవడం,కట్ ఆఫ్ తేదీ నాటికి పద్దెనిమిది సంవత్సరా లు నిండిన వారి అంశం, పంద్రాజుపల్లికి చెందిన ఒక వృద్ధురాలి స్టేట్ బ్యాంక్ కుటుంబ ఖాతా సంబంధిత సమస్యలను వివరించారు.దీనిపై ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ సానుకూలంగా స్పందిస్తూ, రాజమహేంద్రవరం ప్రాజెక్టు కమిషనర్, ప్రత్యేక కలెక్టర్, దవలేశ్వరం మరియు చింతూరు ప్రాజెక్టు కార్యాలయాల డివిజన్ స్థాయి అధికా రులు,కూనవరం డివిజన్ అధికారి,ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ తదితర అధికారులతో సుమారు యాభై నిమిషాల పాటు చర్చించారు.స్ట్రక్చర్ వాల్యూ నగదు జమ కాని బాధితులు తమ ఖాతా నంబర్లు,లావాదేవీ సూచిక నంబర్లు,బ్యాంకు శాఖ కోడ్ వివరాలతో కూడిన సమాచారం చింతూరు ఐటీడీఏ కార్యాలయానికి అందజేయాలని సూచించారు.అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కమిషనర్‌ను ప్రత్యేకంగా కోరుతూ, సంక్రాంతి పండుగ లోపే బాధితుల ఖాతాల్లో నగదు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# నేటి సమాజం ధర్మ రక్షణ ధర్మ ఆచరణ పై దృష్టి పెట్టాలి

– హిందూ సమ్మేళనం



**కాట్రేనికోన ప్రజా జ్యోతి జనవరి 6:** డా,,బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన ఉప మండలంలో గెద్దనపల్లి గ్రామంలో కాషాయ శోభతో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆర్ ఎస్ ఎస్ వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హిందూ సమాజమే స్వయంగా నిర్వహించుకున్న ఈ హిందూ సమ్మేళనంలో కాకర్లపూడి ప్రతాప్ అధ్యక్షత వహించగా విశిష్ట అతిథిగా విచ్చేసిన శృంగవృక్షం దత్త పీఠాధిపతి శ్రీ సాయి దత్త నాగానంద సరస్వతీ స్వామిజీ మాట్లాడుతూ నేటి సమాజం భక్తితోపాటుగా ధర్మ ఆచరణ ధర్మ రక్షణ మీద కూడా దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రధాన వక్తగా బి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సమాజంలో అత్యవసరమైన సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, హిందూ కుటుంబ వ్యవస్థ, స్వదేశీ, పౌర విధులు వంటి ఐదు విషయాల్లో పరివర్తన కోసం సమాజమంతా కృషి చెయ్యాలని, సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అలవాటు చే యాలని. సామాజిక సమరసత హిందూ ధర్మంలో చాలా ము ఖ్యమైన అంశం, కావున మనం కుల, ప్రాంత, ఆర్థిక తారత మ్యాలు విడిచి కృషి చేసి భార త మాతను విశ్వ గురువుగా నిలుపుకుందాం అని పిలుపు నిచ్చారు. చి,,గొల కోటి సం స్కృతి నృత్య ప్రదర్శన చూపరు లను ఆకట్టుకుం టుం ది. కార్యక్రమ అనంతరం స్థానిక కులవృత్తులు వారిని స్వామీజీ చేతుల మీదుగా ఆత్మీయ సత్కారం జరిగింది.ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా దంతులూరి సీతారామ కృష్ణం రాజు గ్రంధి నానాజీ ఆకొండి మహేష్ కొప్పిశెట్టి మల్లికార్జున రావు పెన్మెత్స గోపాల కృష్ణం రాజు గొలకోటి వెంకట రెడ్డి ఇందుకూరి సూరిబాబు మల్లాడి రాధాకృష్ణ చెరుకు రామకృష్ణ_టివి చిన్నబ్బాయి సినీనటులు పుష్పా సురేష్ బొంతు కనకా రావు ఏలూరి రాంబాబు సలాది శ్రీనివాస రావు నంద్యాల నరసింహ స్వామి మట్టా సూరిబాబు మట్టా శివకుమార్ సత్తి బాబురాజుసత్యవాడ సతీష్ మరియు అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

# టీ డి పి పార్టీకి కార్యకర్తలే అసలైన బలం

: ఎమ్మెల్యే కోట్ల సూర్య



**డోన్ ప్రజా జ్యోతి :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉత్తమ కార్యకర్తగా గుర్తించి ప్రశంస పత్రం ఎస్.ఎన్ కుమార్ కు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కోట్ల కుటుంబాన్ని నమ్ముకున్నందుకు ఉత్తమ కార్యకర్తగా ప్రశంసా పత్రం రావడంతో మా పై మరింత బాధ్యత పెరిగిందని ఎస్.ఎన్ కుమార్ తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు నారా లోకేష్ కి అలాగే డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి మరియు సుజాతమ్మ కి మరియుకేశన్న గౌడ్, రాఘువేంద్ర రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎడవలి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



**మద్దికేర జనవరి 6 (ప్రజా జ్యోతి) :** మద్దికేర మండలం ఎడవలి గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ సుంకులమ్మ అమ్మవారి దేవర కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కాగంటి శ్రీదేవి అమ్మ మాట్లాడుతూ పాడిపంటలతో సమృద్ధిగా మంచి వర్షాలు కురిసి రైతాంగం సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గారి వెంట మండల కన్వీనర్, జెడ్పిటిసి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, మండల ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, ఎడవలి గ్రామం వైఎస్ఆర్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బద్వేల్ లో రహదారి భద్రత వారోత్సవాలు



**బద్వేల్, జనవరి 06,(ప్రజా జ్యోతి ) :** 37వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా బద్వేలు పట్టణంలోమంగళవారం నాడు రవాణా శాఖ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు రోడ్డులోని నాగభూషణం కాలేజీ వద్ద నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు విద్యార్థినీ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ లింగప్ప, రూరల్ సీఐ కృష్ణయ్య, రవాణా శాఖ అధికారి శేఖర్ రావులు మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని టాక్సీ డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలని రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలన్నారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరు తెలుసుకొని వాటిని ప్రతి వాహన దారుడు విధిగా పాటించినపుడే ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం కళాశాల ఏవో సాయికృష్ణ అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ రూరల్ ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాంటిసోరి స్కూల్‌లో విద్యార్థులకు భద్రతాపై అవగాహన సదస్సు

ముఖ్య అతిథిగా హాజరైన చింతూరు ఏఎస్పీ బి.హేమంత్



**కూనవరం,జనవరి 06 (ప్రజాజ్యోతి):** స్థానిక కూనవరం పట్టణంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థుల భద్రత, స్వీయ రక్షణపై మంగళవారం నాడు విస్తృత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చింతూరు ఏఎస్పీ బి.హేమంత్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి,విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో అవసరమైన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్వీయ రక్షణ ,ఆపద సమయంలో విద్యార్థులు తమను తాము ఎలా కాపాడుకోవాలో ఏఎస్పీ వివరించారు.గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ ,చిన్న వయసు నుండే స్పర్శలోని మంచి,చెడుల మధ్య తేడాలను గుర్తించాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనర్థాలను వివరించారు.అత్యవసర సమయాల్లో రక్షణ కోసం ఃశక్తిః యాప్‌ను ఫోన్లలో ఎలా ఇన్‌స్టాల్ చేయాలి, దాని ద్వారా పోలీసుల సహాయం ఎలా పొందాలో విద్యా ర్థులకు ప్రాయోగికంగా చూపించారు.(విద్యార్థుల భద్రతే పోలీస్ శాఖ ప్రాధాన్యత ,ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయం వీడి పోలీసులకు లేదా పెద్దలకు సమాచారం అందించాలి ఏఎస్పీ అన్నారు.కూనవరం ఎస్సై బి. రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల రక్షణకు పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాజీ ఎస్సై లతశ్రీ మాట్లాడుతూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు కనిపిస్తే వెంటనే స్పందించాలని కోరారు.అనంతరం పోలీస్ అధికారులు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సు తమలో ఎంతో ధైర్యాన్ని, చైతన్యాన్ని నింపిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేయగా, పాఠశాల యాజమాన్యం పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది.


# ఆశా వర్కర్లకు ప్రోత్సాహం కలిగించిన “ఆశా దే” కార్యక్రమం

ఆరోగ్య సేవలపై ఆశా వర్కర్లకు మార్గదర్శనం




**గుడిబండ, జనవరి 6 (ప్రజా జ్యోతి) :** గుడిబండ :మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే “ఆశా డే” కార్యక్రమం ఈ నెల 6వ తేదీనఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఆశా వర్కర్ల సేవలను గుర్తించి, వారికి మరింత అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో గుడిబండ పి. హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు ఆరోగ్య సంబంధిత మార్గదర్శకాలు, తాజా ప్రభుత్వ పథకాలపై సమాచారం, అలాగే సేవల నిర్వహణలో ఎదురయ్యే అనుభవాత్మక సమస్యలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సేవలను ప్రశంసిస్తూ, “మీ సేవలే గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు బలమైన ఆధారం” అని పేర్కొన్నారు. సమావేశంలో ఆశా వర్కర్లు తమ అనుభవాలను పంచుకుంటూ, తల్లి–శిశు ఆరోగ్యం, వ్యాధి నివారణ, ఆరోగ్య శిబిరాల నిర్వహణ వంటి అంశాల్లో తమ పాత్రను వివరించారు. కార్యక్రమం ముగింపులో వారికి అల్పాహారం అందించడంతో పాటు, ప్రోత్సాహక పదాలు వినిపించబడ్డాయి.

## ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా తుగ్గలి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన రంగయ్యను ఎన్నిక


BHARATIYA JANATA PARTY, KURNOOL, A.P.
Ulchala Laxman Naidu
District President BJP(OBC)
Cell:9908545229,7780738007
#H.no:8/184,Ulchala Village, Kurnool MDD.t,Pin:518468 Andra Pradesh
Date : 06/1/26
నియామక పత్రం
ప్రియమైన Rangayya గారు మీరు పార్టీ పట్ల చూపిన అంకితభావం,సేవభావం,మరియు నాయకత్వ లక్షణాలను పరిగణలోకి తీసుకొని కర్నూలు జిల్లా Pattikonda నియోజకవర్గానికి చెందిన మిమ్మల్ని జిల్లా భారతీయ జనతా OBC మోర్చ EC Member గా నియమిస్తున్నాము
ఈ బాధ్యత ద్వారా భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలని ప్రజల్లోకి తీసుకువెళ్లి బలోపేతం చేస్తారని అదేవిధంగా పార్టీ పట్ల నిబద్ధతతో అంకితభావంతో క్రమశిక్షణగా మెలుగుతారని ఆశిస్తూ మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము
ఇట్లు
ఉల్చాల లక్ష్మణ్ నాయుడు
జిల్లా అధ్యక్షులు OBC మోర్చ కర్నూలు
ulchalalaxmannaidu@gmail.com
ulchalalaxmannaidu



**తుగ్గలి జనవరి 6 (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు, కర్నూలు జిల్లా తుగ్గలి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన రంగయ్యను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు కి, అలాగే భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు లో పార్టీ బలోపేతం కోసం, ఓబీసీ వర్గాల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం అంకితభా వంతో పనిచేస్తానని రంగయ్య తెలిపారు. ఈ నియామకంపై తుగ్గలి మండలం, రాంపల్లి గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ రంగయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## రెండవ రోజుకు చేరిన సహకార సంగం ఉద్యోగులు దీక్షలు

సంఘీభావం తెలిపిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర,



**పత్తికొండ జనవరి 6 (ప్రజా జ్యోతి) :** జేఏసీ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సహకార సంఘం ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో రెండవ రోజుకు చేరాయి రెండవ రోజు దీక్షలో కూర్చున్న ఉద్యోగులకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, పూలమాలలు వేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన జీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని రిటైర్మెంట్ వయోపరిమితి 62 సంవత్సరాలకు చేయాలని జీతభత్యాలు డ్యూటీ పద్దులు రద్దు చేయాలని 2019 తర్వాత సహకార సంఘంలో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని సీనియార్టీ ప్రాతిపదికన జిల్లాలో ఖాళీగా ఉన్న సీఈవో పదవులను వీరితో భర్తీ చేయాలని ఐదు లక్షల వరకు ఆరోగ్య భీమా కల్పించాలని గ్రాజివిటీ చట్టాలను అనుసంధానంగా వీరికి వర్తించేలా చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కు వినతిపత్రం అందించారు. ఈ రిలే దీక్షలకు సిపిఐ నాయకులు నబి రసూల్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రహంతుల్లా, గిడ్డయ్య, ఏసు ప్రవక్త, మల్లికార్జున, చాంద్ బాషా, శివ గౌడ్, రమణ, ఎర్రి స్వామి, నాయుడు, తదితర సహకార సంఘ ఉద్యోగులు పాల్గొన్నారు.




# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆళ్లగడ్డ జనవరి 06 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆళ్లగడ్డ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక ఎంఆర్సిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆళ్లగడ్డ మండల విద్యాశాఖ అధికారిణి శ్రీమతి శోభా వివేకవర్ధిని అధ్యక్షత వహించారు .వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ చాలా ఆకర్షణీయంగా ఉందని తెలిపారు. భారతీయ ప్రాచీన శిల్పకళా సంపదనిలయాలు అయిన, కోణార్క దేవాలయము, కన్యాకుమారి లోని వివేకానంద రాక్ మెమోరియల్, ఎల్లోరా, అజంతా, మధుర మీనాక్ష ఆలయచిత్రాలను గుర్తించి ముద్రించడం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. స్టిక్కర్ క్యాలండర్ లో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గీత రచయిత శ్రీ బంకించంద్ర చట ర్జీ వారి ఫొటో ముద్రిం చడం చాలా బాగుందన్నారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా గౌర వాధ్య క్షలు సుధాకర్ రావు, జి ల్లా ఆర్థిక కార్యదర్శి శ్రీపతి మండ ల అధ్యక్షలు సంజీవ రాయు డు, మండల ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి, కార్యదర్శి బుచ్చి బాబు, గంగాధర్ , రుద్రవరం మండలం నాయకులు జి. ప్రవీణ్ కుమార్,రామాంజనేయులు, మల్లికార్జున రాజు, జాతీయ సాహిత్యపరిషత్ జిల్లా సంయోజక్ శ్రీ రామకృష్ణ ఉపాధ్యాయులు ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ సార్ ,రమేష్, విప్ర నారాయణ ఆచారి , సంజీవ రాయుడు మొదలైన వారు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి పోటీలలో, వెండి కాంస్యం, పథకాలు

– జాతీయ జట్టుకు ఎంపిక

**ఆళ్లగడ్డ జనవరి 06 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన శ్రీ సోమల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీ క్రీడాకారులకు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో డి ఎస్ ఎన్ విశ్వనాథ్ ( బోల్ట్ ) అండర్ 19 స్కూల్ గేమ్స్ సింగరా యకొండ లో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో రెండవ స్థానం సాధిం చారు, విజయవాడలో జరిగిన అండర్ 17 బాలికల స్కూల్ గేమ్స్ క్రికెట్ జట్టు మూడవ స్థానం సాధించి కాంశ్యపతకాన్ని గెలుపొందారు , హేమంత్ నాయక్ కడపలో జరిగిన సౌత్ జోన్( కడప కర్నూలు అనంతపురం చిత్తూరు నెల్లూరు ) క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం జరిగినది. ఆదిత్య చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో రెండవ స్థానం సాధించడమైనది , అని అడ్వకేట్ శ్రీమతి కే రమాదేవి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నుండి రిశ్వ హర్షిని, మధు వర్షిని, అమ్మాయిలు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో ఆడడం అనేది చాలా గొప్ప విషయం ఆళ్లగడ్డ లో మొట్టమొదటి సారిగా అమ్మాయిలు క్రికెట్ ఆడటం ఇదే మొదటిసారి అని అనుకుంటున్నాను వారికి శిక్షణ ఇచ్చినటువంటి కోచ్ డిపి సుబ్బారాయుడు అభినందిం చాలి, క్రీడాకారుల తల్లిదండ్రు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపాలి వీరు ఇంతటితోనే ఆగకుండా ఇంకా మంచి శిక్ష ణ తీసుకొని ఉన్నత స్థాయికి వె ళ్లాలని కోరుకుంటున్నాను అ నంతరం అడ్వకేట్ బివి సుబ్బా ఒడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ కు వివిధ రకాల క్రీడలలో పథకా లు సాధించిన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ డి ఎస్ ఎన్ విశ్వనాథ్ ( బోల్ట్ ) జనవరి 11, 12, 13,14 , వరకు ఢిల్లీలో జరిగే 47 వ జూనియర్ నేషనల్ ఛాంపి యషిప్ పోటీలలో పాల్గొంటా డు అని ఆళ్లగడ్డలో ఆర్ఆర్ అకాడమీ వారు క్రీడల అభివృద్ధి కొరకు మా మిత్ర బృందం ఎస్ వి ఎన్ హరిప్రసాద్ రెడ్డి , మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ ఏ వి రామ సుబ్రమణ్యం క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేంతవరకు నిరంతరంగా సేవలు అందిస్తామని అన్నారు.



# మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మెడికల్ చెకప్ క్యాంపు

: ఆరోగ్య పరిరక్షణలో మరో ముందడుగు

**డోన్ : ప్రజా జ్యోతి :** పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఉచిత మెడికల్ చెకప్ క్యాంపును విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు అవసరమైన వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్సలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మెప్మా సిబ్బంది తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో మొత్తం 16 రకాల వైద్య పరీక్షలు నిర్వహించగా, వాటికి సంబంధించిన 16 విభాగాల వైద్యులు మహిళలకు పరీక్షలు నిర్వహించారు. రక్తపరీక్షలు, షుగర్, బీపీ, థైరాయిడ్, కంటి పరీక్షలు, గైనకాలజీ పరీక్షలు తదితర ముఖ్యమైన వైద్య సేవలు అందించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్యుల సూచనలు, సలహాలు కూడా అందించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు మాట్లాడు తూ, మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యానికి మూలమని, అందుకే ప్రభుత్వం మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారి స్తూ ఇలాంటి ఉచిత వైద్య శిబి రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారిం చవచ్చని వారు పేర్కొన్నారు. ఈ క్యాంపులో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ, ఇలాంటి ఉచిత మెడికల్ చెకప్ క్యాంపులు తమకు ఎంతో ఉపయోగపడతాయని, ఖరీదైన వైద్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవడం వల్ల ఆర్థిక భారం తగ్గిందని తెలిపారు. మహిళలకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహిస్తున్న సఖి సురక్ష కార్యక్రమం బుధవారం రోజు కూడా కొనసాగిస్తున్నందున పట్టణ మహిళలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని డోన్ మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ మరియు మెప్మా సి.ఓ సువర్ణలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్యాంపులను తరచుగా నిర్వహించాలని వారు కోరారు.




## ప్రజా దర్బార్ ఉ “మీ భూమి ఉ మీ హక్కు”



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం “ప్రజా దర్బార్ ఉ మీ భూమి ఉ మీ హక్కు” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా రాజముద్రతో కూడిన పట్టా పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజల నుండి నేరుగా సమస్యలను తెలుసుకున్నారు. భూ సమస్యలు, పట్టాలు, రెవెన్యూ సంబంధిత అంశాలపై ప్రజలు చేసిన విజ్ఞప్తులను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పాల్గొన్న ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జనవరి 6 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని,రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభించేలా కట్టుబడి ఉందని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. మంగళవారం గుంతకల్లు పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులకు గిట్టుబాటు ధర హామీ పంటలకు సరైన మద్ద తు ధర అందించడం కోసం కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో కందుల కొనుగోలు కేంద్రాన్ని చేపట్టిందని, ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధర ఒక క్వింటా రూ: 8000 ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దళారులకు అవకాశం లేదు దళారుల జోక్యం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే కందులు కొనుగోలు జరుగు తుందని దీంతో రైతులకు పూర్తి లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. అధికారు లు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను సిబ్బంది పెట్టకుండా కందుల ను వెంటనే సేకరించాలని ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్, డైరెక్టర్లు రైతులు అలాగే కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు





**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 06 :** ఆళ్లగడ్డ పట్టణంలోని కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా సీఐ యుగంధర్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర రావు, ఆర్ ఈ పి ఎల్ రోడ్డు సేఫ్టీ మేనేజర్ ఖాదర్ వలి, రూట్ ఆఫీసర్ కూతుబుద్దీన్ బాషా లు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని విద్యార్థులకుసూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అధికారులు వెల్లడించారు.రోడ్డు మీద నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, యువత జాగ్రత్తగా ఉండాలని వారికి సూచించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై వివరంగా అవగాహనకల్పించారు,కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ సదస్సుకు విద్యార్థులు మంచి స్పందన చూపగా, అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ చురు కుగా పాల్గొన్నారు. ఆర్బి డీఈ సుబ్బారా యుడు,కే విసుబ్బా రెడ్డి డిగ్రీకళాశాలప్రిన్సిపల్ భూమశ్రీనివాస్రెడ్డి,టోల్ప్లాజా అంబులెన్సుమరియుపెట్రోలియంసిబ్బందితదితరులు పాల్గొన్నారు

## మోటార్ సైకిల్ ను ఢీకొన్న కారు ఒకరు మృతి మరొకరికి గాయాలు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 06 :** ఆళ్లగడ్డలోని ఏవీ గోదాము వద్ద మోటార్ సైకిల్ ను ఢీకొన్న కారు సంఘటనలో ఆంజనేయులు మృతి చెందారు. హైదరాబాద్ నుంచి తిరుపతి కి వెళ్ళున్న ఖా11జూ7263 కారు మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో మోటార్ సైకిల్ నడుపుతున్న నడుపుతున్న పవన్ కుమార్ కు గాయాలు కాగా ఆంజనేయులు మృతి చెందారు.అహోబిలం లక్ష్మ నరసింహ స్వామివారిని దర్శించుకుని సొంత గ్రామమైన జమ్మలమూరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి మోటార్ బైక్ పై వస్తుండగా ఘటన చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేయడం జరిగింది.

## ప్రాజెక్టులో ఉపాధి, భూములకు పరిహారం ఇవ్వండి.

### ఏపీ జెన్కో అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి.



**ముత్తుకూరు, జనవరి 6 (ప్రజా జ్యోతి) :** ఏపీ జెన్కో ప్రాజెక్టులో కృష్ణపట్నం గ్రామస్తులకు ఉద్యోగాలు కల్పించి భూములకు నష్ట పరిహారం ఇవ్వాలని స్థానికులు ప్రాజెక్ట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కృష్ణపట్నం వద్ద ఏపీ జెన్కో బొగ్గు రవాణా కేంద్రం వెంబడి భూములను ప్రాజెక్టు అధికారులు సందర్శించారు. ప్రాజెక్టు భూములను ఖాళీ చేయాలని గ్రామస్తులకు అధికారులు తెలియపరిచారు. భూములు ఖాళీ చేస్తే బ్రతుకుతెరువు కోల్పోతామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కనుక న్యాయం చేయాలని అధికారులను కోరారు. గ్రామస్తుల డిమాండ్లను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ అన్నారు. భూములు స్వాధీనం చేసే ప్రక్రియలో జిల్లా కలెక్టర్, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను కలుస్తామని ప్రాజెక్ట్ అధికారులు అన్నారు.

## ఎంఈఆర్సీలో ఏటిఏ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### -మండల విద్యాశాఖ అధికారి తుర్రం లక్ష్మయ్య ఆవిష్కరించారు.



**కూనవరం ప్రజాజ్యోతి జనవరి 06:** కూనవరం మండల విద్యా వనరుల కేంద్రంలో ఏటిఏ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. మండల విద్యాశాఖ అధికారి తుర్రం లక్ష్మయ్య గారు క్యాలెండర్ను ఆవిష్కరించి, 2026ఉ27 విద్యా సంవత్సరంలో నాణ్యమైన బోధనతో మండలాన్ని జిల్లాలో ముందుంచాలని ఉపాధ్యాయులను కోరారు. ఏటిఏ కార్యక్రమాలు ఆదివాసీ సమాజానికి ఉపయోగపడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిచ్చడి అప్పారావు జి ఎఫ్ ఎల్ , టి ఎ ఆర్ ఎల్ , 100 రోజుల యాక్షన్ ప్లాన్ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు కట్టం వీరయ్య, జిల్లా అధ్యక్షులు సరయం అనిల్ కుమార్ పాల్గొని ఏటిఏ ఉద్యమాల ఫలితాలు ఉపాధ్యాయులకు లాభిస్తున్నాయని పేర్కొన్నారు. మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## గుంతకల్లు రైల్వే లో పనిచేస్తున్న సిటీఎస్ కార్మికులను తొలగించరాదని: ర్యాలీ



**గుంతకల్లు జనవరి 6 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రైల్వే లో పనిచేస్తున్న సిటీఎస్ కార్మికులను తొలగించరాదని రైల్వే స్టేషన్ నుండి డిఆర్ఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు సిటీఎస్ కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు రైల్వే డివిజన్ నాయకులు సాకే నాగరాజు మాట్లాడుతూఅబశ్రీశ్రీ గత 18 సంవత్సరాల నుండి 85 మంది కార్మికులు ట్రైన్ క్లినిక్ వర్క్ లో కార్మికులు పనిచేస్తున్నారు. కానీ కొత్తగా వచ్చిన సబ్ కాంట్రాక్ట్ కేవలం 50 మంది కార్మికుల పని చేయండి మిగతా కార్మికులు తొలగించా మని చెప్పడం జరిగింది. దీంతో కార్మికులు ఆవేదన గురి అయి రైల్వే స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి డిఆర్ఎం ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి తన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవి ధంగా కనీస వేతనం 26 వేల రూపాయలు, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, హెల్త్ అలవెన్స్ కూడా ఇవ్వాలని, ప్రతి నెల ఒకటో తారీకు లోపల శాలరీ పడేవిధంగా చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించా లని, డిమాండ్ చేశారు. దీంతో వెంటనే స్పందించిన స్థానిక ప్రజా ప్రతినిధులు ఎలాంటి తొలగింపులు ఉండవని యధావిదంగా కొనసాగిస్తా మని హామీ ఇవ్వడంతో ధర్నాను విరింపజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి. సుబ్రహ్మణ్యం, బి. చిరంజీవి, కే. ఆంజనేయులు, ఆర్, జయ రాజు, ఎం .అలిగేరప్ప, కోసికి వీరేశ్, మ్.రత్నమయ్య, తదితరులు సిటీఎస్ కార్మికులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

- గ్రాట్యుటీ చట్టం ప్రకారం అమలు చేయాలి
- 2014,2024 తాలూకు పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలి
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు ఎర్నేనా పాపినాయుడు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వమే తక్షణమే పరిష్కరించాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు,పొందూరు పి. ఎ .సి.ఎస్ సి.ఈ.ఓ ఎర్నేనా పాపినాయుడు అన్నారు. పి. ఎ .సి.ఎస్ రాష్ట్ర యూనియన్ ఆదేశాల మేరకు విజయవాడ ధర్నా చౌక్ లో స్టేట్ యూనియన్ నిరాహార దీక్షకు మద్దతుగా పొందూరు మండల కేంద్రంలో డి.సి.సి.బి బ్యాంకు ముందు పొందూరు ,జి సిగడాం , బాతువ పి. ఏ.సి.ఈ సిబ్బంది ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 36 తక్షణమే అమలు చేయాలని ,గ్రాట్యుటీ చట్టాన్ని అమలు పరచి చట్టప్రకారంగా చెల్లింపు చేయాలని పిలుపునిచ్చారు . 2019,2024 తాలూకు పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు చేసి , అప్పటివరకు మధ్యంతర భృతి అమలు చేయాలన్నారు. వీటితోపాటు సహకార సంఘాల ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలు అమలు చేయాలని తదితర అంశాలపై డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 5 లక్షల కంటే తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించి , సర్వీస్ లో ఉండగా మరణిస్తే ఆ ఉద్యోగి కుటుంబానికి 20 లక్షలు టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.సి.బి బ్యాంకు మేనేజతెలు సౌజన్య , ఈశర్ల కృష్ణం నాయుడు ,వెంకటరావు ,చిన్న ,పి. ఎ.సి.ఎస్ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

## ఓబులంపల్లె లో ఏ పి ఎస్ పి డి సి ఎల్ సి జి ఎం ఆదిశేషయ్య పర్యటన



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్, జనవరి 06 :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ నిర్వహిస్తున్న "కరెంటోళ్ల జనబాట" కార్యక్రమం ఈ రోజు ఆళ్లగడ్డ సబ్-డివిజన్ పరిధిలోని ఓబులంపల్లి గ్రామంలో జరిగింది.ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన ఏ పి ఎస్ పి డి సి ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఆదిశేషయ్య హాజరయ్యారు. ఆయన గ్రామంలో వీధి వీధినా పర్యటించి, ప్రజలతో నేరుగా మాట్లాడారు. విద్యుత్ సంబంధిత సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.పర్యటనలో భాగంగా వీధి దీపాల నిర్వహణ, విద్యుత్ అంతరాయాలు, వీధి స్తంభాలు, విద్యుత్ లైట్లు, నియంత్రికలు మరియు తీగల పరిస్థితిని ఆయన స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను సేకరించి, అధికారులతో కలిసి సమీక్షంచారు. గుర్తించిన సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్యలు ఎదురైతే 1912 నంబర్కు కాల్ చేయడం ద్వారా త్వరగా పరిష్కారం పొందవచ్చని ప్రజలకు ఆయన తెలియజేశారు.అనంతరం గ్రామంలోని పాఠశాలలు, సచివాలయ భవనాలను సందర్శించి, అక్కడి విద్యుత్ సౌకర్యాలను పరిశీలించారు. విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.పర్యటన ముగింపులో సిబ్బందికి ఆదేశిస్తూ, ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించేలా కృషి చేయాలని, అవసరమైన అన్ని సహాయ సహకారాలనూ త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో ఆళ్లగడ్డ సబ్-డివిజన్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. శ్రీనివాసులు, ఏఈ ప్రసాద్ రెడ్డి తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఆర్డిఓ భరత్ నాయక్



**తుగ్గలి జనవరి 6 ( ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ఆదేశా ల మేరకు తుగ్గలి మండ లం లోని బొందిమడుగుల మరియు లింగనేను దొడ్డి లో మంగళవారం ఆర్డీవో డాక్టర్ భరత్ నాయక్ ఆధ్వర్యంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ల బ్ధిదారులకు అందజేసి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల యాజమాన్య హక్కులకు సంబం ధించి న పట్టాదారు పాసు పుస కాలపై రైతుల నుండి విమర్శలు వచ్చాయ న్నా రు. దీనిపై స్పందించిన ప్రస్తుత కూటమి ప్రభు త్వం అధి కారంలోకి వచ్చి న వెంటనే రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలిపినట్లు ఈ మేరకు ఆచరణలోకి తీసుకొని వచ్చి రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పట్టాదారు పాసు పుస్తకం మీద క్యూఆర్ కోడ్ ఉందని ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే మీ భూమి లొకేషన్ ఎక్కడ ఉందో తెలుస్తుందన్నారు. టెక్నాలజీని ఉపయోగించి డిజిటలైజేషన్ చేసి భూ యజమానుల హక్కులు పరిరక్షంచడం జరిగిందన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే




**జనవరి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని మర్యా దపూర్వకంగా కలిసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ సంద ర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరు చేయవలసిన నిధులు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం లింక్ రోడ్లను,వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ తరలింపుకు రైతులకు ఉపయోగపడే విధంగా రోడ్లను వేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.

## గుడిబండ తహసిల్దార్ కార్యాలయంలో ఆధార్ సేవలు

### జిల్లా పేరు మార్పులకు ఆధార్ సెంటర్లో అవకాశం

### ఆధార్ డేటా అప్డేట్కు తహసిల్దార్ కార్యాలయం వద్ద సౌకర్యం




**గుడిబండ, జనవరి 6 (ప్రజా జ్యోతి) గుడిబండ:** కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కార్డ్ సెంటర్ ద్వారా పౌరులు తమ ఆధార్ వివరాల్లో అవసరమైన మార్పులు చేసుకోవచ్చని సెంటర్ నిర్వాహకుడు హనుమంతరాయప్ప తెలిపారు.ఆధార్ కార్డులో ఉమ్మడి అనంతపురం జిల్లా పేరును ః శ్రీ సత్య సాయి జిల్లాఃగా మార్చడం, ఇంటి పేరు మార్పు, జిల్లా మార్పు, మొబైల్ నెంబర్ అప్డేట్, బయోమెట్రిక్ సమస్యల పరిష్కారం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సేవల కోసం గుడిబండ తహసిల్దార్ కార్యాలయంలోని ఆధార్ సెంటర్ని సంప్రదించాలని, అవసరమైన మార్పులు చేసుకోవడానికి పౌరులు ముందుకు రావాలని హనుమంతరాయప్ప విజ్ఞప్తి చేశారు

## కొండ రెడ్లకు ఏఎస్పీ హేమంత్ ఆత్మీయ భరోసా ఐటీడీప ఫామ్‌లో దుప్పట్ల పంపిణీ



**కూనవరం,జనవరి 06 (ప్రజాజ్యోతి):** చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్ మంగళవారం కూనవరం మండలం కోతులు గుట్టలోని ఐటీడీఏ ఫామ్‌ను సందర్శించి గిరిజనుల పట్ల తన మానవీయతను చాటుకున్నారు. ఫామ్‌లో నివసిస్తున్న కొండ రెడ్డి కుటుంబాలకు చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని దుప్పట్లు పంపిణీ చేసి వారి సంక్షమంపై ఆరా తీశారు.గిరిజనుల జీవన పరిస్థితులు,వారి అవసరాలను అడిగి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పించారు.ఐటీడీఏ ఫామ్‌లో ఉన్న చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన ఏఎస్పీ హేమంత్ తన సొంత వాహనంలో పిల్లలను ఎక్కించుకొని పరిసర ప్రాంతాలను తిప్పారు.పోలీస్ అధికారి ఆత్మీయతను చూసిన పిల్లలు ఆనందంతో ఉత్సాహంగా స్పందించగా,గ్రామస్థులు ఆయన చర్యలను అభినందించారు.అనంతరం ఏఎస్పీ కూనవరం పోలీస్ స్టేషన్‌కు చేరుకొని స్టేషన్ రికార్డులు,సెంట్రీ పోస్టులను క్షణ్ణంగా తనిఖీ చేశారు.విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.చట్ట వ్యవస్థల పరిరక్షణలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ఏఎస్పీ పర్యటన గిరిజనుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు పోలీస్ వ్యవస్థపై విశ్వాసాన్ని మరింత పెంచిందని స్థానికులు తెలిపారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన 30 కుటుంబాల సభ్యులు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 06 :** ఏపీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చే సంక్షమ పథకాలు మరియు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేసే అభివృద్ధిని చూసి, ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామానికి చెందిన యాదవ సంఘం 30 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ సమక్షంలో టిడిపి పార్టీ చేరి కండువా కప్పించుకోవడం జరిగింది.ఆళ్ల పెద్ద సుబ్బయ్య, ఇస్మాయిల్ ఆధ్వర్యంలో 1)అంబారపు నారాయణ, 2)పంథల తిరుపాలు,3)సత్యనారాయణ, 4)డాక్టర్ రవి, 5)కాకల్ల పామన్న,6) కంపమళ్ళ ఈశ్వరయ్య, 7)కాకల్ల శంకర్, బాలుడు, వీరితోపాటు ఇంకా కొంతమంది పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేస్తున్న అభివృద్ధి మాకు ఎంతగానో నచ్చిందని అందుకోసమే వైసీపీని వీడి టిడిపికి రావడం జరిగిందని తెలియజేశారు.

## 55 ఏళ్లుగా జీవనాధారం అయిన గ్రామపంచాయతీ స్థలంపై పేదల పోరాటం

### గుంతకల్లు లోకదాలత్‌ను ఆశ్రయించిన కసాపురం బాధితులు



**గుంతకల్లు జనవరి 6 (ప్రజా జ్యోతి):**గుంతకల్లు మండలం లోని కసాపురం గ్రామం, సర్వే నెంబర్ 194లోని గ్రామపంచా యతీ స్థలంలో ఆలయం సమీపంలో తాము దాదాపు 55 సంవత్సరాలుగా బంకుల ను ఏర్పాటు చేసుకొని తరతరాలుగా పూలు, టెంకా యలు విక్రయించే కుటుంబా లను పోషించుకుంటూ, పిల్లల ను చదివించుకుంటూ శాంతి యుతంగా జీవిస్తున్నామని వారు తెలిపారు. ఇటీవల కొందరు రాజకీయ స్వార్థ ప్రయోజనాలతో ఈ స్థలంపై జోక్యం చేసుకుని బంకులను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. తాము నివసిస్తున్న స్థలం మొత్తం గ్రామ పంచాయతీకి చెందిన దేనని, వ్యక్తిగత భూమి కాదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఎమ్మార్వో కి పలుమార్లు విన్నవించినా సంబంధిత అధికారులు సరైన స్పందన చూపలేదని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో తమకు న్యాయం జరగకపో వడంతో చివరికి గుంతకల్లు లోకదాలత్ కోర్టును ఆశ్రయిం చామని బాధితులు తెలిపారు. పేదల హక్కులు కాపాడే వరకు, న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...."ఇన్ని సంవత్సరాలుగా జీవనాధారం గా ఉన్న బంకులను అక్రమంగా తొలగించడం పేదల పొట్టకొట్ట డమే. ప్రభుత్వ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని పేదలకు న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కసాపురం జక్కన్న, పుల్లన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎర్రి స్వామి, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, పాల్గొని సంఘీభావం తెలిపారు. పేద లకు న్యాయం జరిగేంత వరకు బంకులను కదిలించవ ద్దని, ఎలాంటి బలవంతపు చర్యల కు పాల్పడకూడదని అఖిల భారత రైతు కూలీ సంఘం గుంతకల్లు డివిజన్ కమిటీ అధికారులను కోరింది.

## నెల్లూరులో ఎక్స్ ప్రెస్ హైవే అవసరం నగర పరిధిలో 18 క్రాసింగులు

### ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అదొక్కటే మార్గం
### హౌసింగ్ అక్రమాలపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలి
### ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి



**జనవరి 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):**నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, బల్లి కళ్యాణ చక్రవర్తి, జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఇన్ చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, జిల్లా అధికారులు **సమావేశంలో సోమిరెడ్డి ప్రస్తావించిన అంశాలు :**గిరిజనులు, నిరుపేదల ఇళ్ల నిర్మాణం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఇళ్ల నిర్మాణంలో చోటుచేసుకున్న అవినీతి థర్డ్ పార్ట్ విచారణలోనూ నిర్ధారణ అయింది.పేదల ఇళ్ల విషయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి.హౌసింగ్ శాఖపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. రిలయన్స్ కంపెనీ కోసం ముత్తుకూరు మండలంలో సేకరించిన 2600 ఎకరాల భూములు నిరుపయోగంగా ఉన్నాయి. 17 ఏళ్లుగా పంటలు లేకుండా ఖాళీగా ఆ భూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి.పూడిపర్తిలో 1981లో దళితులు, గిరిజనులకు కేటాయించిన 400 ఎకరాలకు పైగా భూములు కక్రతుమ్మ చెట్లతో అడవులుగా మారాయి. జిల్లాకు విశ్వసముద్ర, క్రిబ్ కో ఇథనాల్ ప్లాంట్లు వచ్చిన నేపథ్యంలో ఆ భూముల్లో మొక్కజొన్న సాగుపై దృష్టి పెట్టాలి.ఆ భూములు సాగులోకి వస్తే 100కి దళిత, గిరిజన కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది.నెల్లూరు నగర పరిధిలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య పెరిగిపోయింది..లెవల్ క్రాసింగుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. బుజబుజనెల్లూరు నుంచి పెన్నావంతెన వరకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం అవసరమవుతుంది...ఈ విషయమై నేను గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశాను. జిల్లా ఎంపీలు ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందు పెట్టాలి.

## డిజేబుల్ స్పోర్ట్స్ పర్సన్ సమస్యని అధికారుల దృష్టికి

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుళ్తాం కిషోర్ గునుకుల గారుబిజనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా



**జనవరి 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**నెల్లూరు నుంచి స్పోర్ట్స్ ప్లేయర్స్ కూడా ఉన్నాము,కూటమి ప్రభుత్వం మాకు సహకరిస్తుంది అన్న వీరి నమ్మకాన్ని ముందుకు నడిపిస్తాం...డిజేబుల్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ వీల్ చైర్ రబ్బీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తరఫున క్రీడా పరికరాలు వసతుల నిమిత్తమై జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కి అర్జీ అందజేసిన నెల్లూరు డిజేబుల్డ్ క్రీడాకారులుజనసేన క్రియాశీలక సభ్యుడు షేక్ మహబూబ్ సాహేబ్,(డౌలాలి) ఆధ్వర్యంలో సిటీలో దాదాపు 20 మంది రబ్బీ,బ్యాట్ మైటన్,క్రిట్ డిజేబుల్ క్రీడాకారులు ఉన్నారు,వారిలో కొంతమంది స్టేట్ లెవెల్స్ ప్లేయర్స్ కూడా ఉన్నారు.ఆటపరికరాలు ,కొన్నివసతులు సౌకర్యాలు కల్పిస్తే ఆటల్లో రాణించగలుగుతాం. జనసేన అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి,కూటమి నేతలకి మా సమస్యను వివరించవలసిందిగా జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం,గోమతి నగర్ నందు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కి వివరించారు.ఆట పరికరాల ఎస్టిమేషన్ వివరాలను తీసుకురావాలని సంబంధిత అధికారులతో చర్చించి, జనసేన అధ్యక్షులు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గారి దృష్టికి,కూటమినేత్ర దృష్టికి ఈ అంశాన్ని తీసుకువచ్చి, చర్చించి వివరాలు తెలుపుతానని వారికి కిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా కరోనా సమయంలో డౌలాలి గారు కొన్ని సేవా కార్యక్రమాల్లో కూడా పాలుపంచుకున్న సంగతి గురించి కిషోర్ ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నెల్లూరు జి ల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,అధికార ప్రతినిధి కా రంపూడి కృష్ణారెడ్డి, జనసేన నాయకులు పవన్ తో నెల్లూరు డిస్టిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు సిహెచ్ బాబు యాదవ్, జి.రంజేష్ కుమార్, షేక్ మహబూబ్ సాహెబ్ (డౌలాభాష), పి. శ్రీనివాసులు, డివిఎస్ కమలాకర్, చీ.సుబ్రహ్మణ్యం, తోట పల్లి సుధీర్,వెంకటరమణ,సాయి గౌతమ్,కూనప రెడ్డి అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేని అంధత్వంలో వైసిపి - జేబీవుల్లా!



**జనవరి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జబీవుల్లా మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించ లేదని, జార్జ్ క్లబ్ వంటివి బంద్ చేయించామని తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆయన పాత ఇంటిలో, దొరసానిపల్లెలో ఓ కళాశాల లో నిర్వహించి కమీషన్లు వసూలు చేశారని ఆరోపించారు. అటువంటి వ్యక్తి వరదరాజుల రెడ్డి అసాంఘిక కార్యకలాపాలు ప్రోత్సహిస్తారనేలా మాట్లాడటం సరికాదన్నారు. వరదరాజుల రెడ్డి ఎనాడూ అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఏసీపీ చక్రవర్తి ని ఎందుకు బదిలీ చేయించాలో తెలపాలన్నారు. జార్జ్ క్లబ్ ఎప్పటి నుండో వుందని, అందులో అంత పెద్ద స్థాయి వ్యక్తులు వుంటారని, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కూడా అక్కడ సభ్యులేనని వివరించారు. రాచమల్లు తెలిపే అభివృద్ధి జీఓలకు, నిర్మాణ దశకే పరిమితమైతే ఎమ్మెల్యే వరద చేసిన అభివృద్ధి కళ్ల ముందు వుందని తెలిపారు. రాచమల్లు తెలిపిన కూరగాయల మార్కెట్, ప్రొద్దుటూరు – ఆర్టీపిపి బ్రిడ్జ ఇంకా నిర్మాణంలోనే వున్నాయని, కానీ గతంలోనే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రొద్దుటూరు – పోట్లదుర్తి బ్రిడ్జ, ప్రొద్దుటూరు లో పలు పోలీసు స్టేషన్లు, వెటర్నరీ కాలేజ్, ప్రొద్దుటూరు – జమ్మలమడుగు బైపాస్ రోడ్డు పూర్తి చేశారని వివరించారు. కూరగాయల మార్కెట్ విషయంలో కేవలం 5 కోట్ల రూపాయలే కాంట్రాక్టర్ కు అందిందని, తాత్కాలిక కూరగాయల మార్కెట్ విషయంలో వైసీపీ చేసిన అభివృద్ధి పై తన వద్ద ఆధారాలున్నాయని వివరించారు. అదేవిధంగా గత 2019 ఎన్నికల సమయంలో ప్రొద్దుటూరు ప్రజలకు 2 సెంట్లలో ఇంటి నిర్మాణం చేసి ఇస్తానని మాట తప్ప లేదా అని ప్రశ్నించారు. నందం సుబ్బయ్య హత్యకేసులో అసలు సూత్రధారుల పేర్లు తొలగించుకుని నేడు వరదరాజుల రెడ్డి పై విమర్శలు చేయడం సిగ్గు చేట్టన్నారు. 1980లో ప్రొద్దుటూరు లో ఎంతో భయానక పరిస్థితులు వున్నాయని, నాడు వరదరాజుల రెడ్డి తొలి సారి ఎమ్మెల్యే అవ్వగానే శాంతి భద్రతలు పరిరక్షంచారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం లో ప్రజలు, వ్యాపారస్తులు భయాందోళనలకు గురై, ఆ పరిస్థితి వద్దనే ప్రొద్దుటూరు ప్రజలు రాచమల్లు ను మాజీ చేశారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా టిడిపి కార్యదర్శి తలారి పుల్లయ్య, మాజీ కౌన్సిలర్ చౌడం వెంకట కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### టిడిపి యువనేత రితేష్ రెడ్డి



**బద్వేల్ జనవరి 6 (ప్రజా జ్యోతి) :** రైతు అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని రైతులకు ఎటువంటి భూ సమస్య లేకుండా చేయాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాసు బుక్కులను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టిందని బద్వేల్ తెదేపా ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి తెలిపారు మంగళవారం నాడు బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండలంలోని పెండ్లి మరి, పంచాయతీలో పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు రైతులు భూముల విషయంలో ఎటువంటి సమస్య లేకుండా రీ సర్వే జరిపి నూతన పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ చేస్తుందన్నారు కావున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల కోసం అనేక సంక్షమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు అందులో భాగంగా కలసపాడు మండలంలో సుమారు 4000 పాసుబుక్కులు వచ్చాయన్నారు కొన్ని చోట్ల ఆధార్ తప్పిదం వల్ల కొన్ని రాలేదని ప్రతి ఒక్కరికి పాసుబుక్కు అందుతుందన్నారు ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదన్నారు మండలంలో మొత్తం 25 విలేజి లలో రిజర్వే జరిగితే వాటిల్లో 15 విలేజీలు రీసర్వే పూర్తి అయిందని మిగతావి పూర్తి చేసి పట్టాదారు పాస్ బుక్కులు అధికారులు అందజే స్తామన్నారు ప్రతినెల 2 తారీకు నుంచి 9 వరకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసారన్నారు ప్రభుత్వ రాజముద్ర తో కొత్తగా ముద్రణ ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సవరణ చేయాలని ఆదేశించిందని ఆయన తెలియజేశారు అనంతరం రైతులకు పట్టాదారు పాసుబుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు మధురవాణి ఏపీ రోడ్డు రవాణా డైరెక్టర్ సాధనకారి రంతు, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జరోసన్న, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ నాగేంద్ర, సీతా వెంకటసుబ్బయ్య, కలసపాడు తెదేపా పార్టీ ఉపాధ్యక్షుడు పట్టాభి రెడ్డి ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి చిన్న రంగారెడ్డి రాచెరువు నీటి సంఘం అధ్యక్షుడు అన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి మామిళ్ళ పల్లె మన్యం మల్లికార్జున రెడ్డి,పెళ్లి మర్రితెదేపా నాయకులు లక్ష్మరెడ్డి, వెంకట్రామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కలసపాడు యువ నాయకుడు శ్రావణ్ కుమార్ రెడ్డి తెల్లపాడు రోసి రెడ్డి, తంబళ్లపల్లె ఉమామహేశ్వరుడి, డీలర్ దాదా, పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి డిప్యూటీ తాసిల్దారు మోహనరాజు, ఆర్ఐ సింధుజ,వీఆర్వో వేణు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సవారమ్మ జాతర.పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని.

అడుగుడుగునా ఎమ్మెల్యే కి స్వాగతం పలికిన బెస్తరపల్లి గ్రామస్థులు.
ప్రజలందరికి సవారమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి.ఎమ్మెల్యే అమిలినేని.
ప్రజలందరికి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.
పోటీలతో పండుగలు చేయరాదు,అందరూ సంతోషంగా జరుపుకునేదే జాతర.
శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకూడదు.
సవారమ్మ తల్లి దీవెనలతో వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని కోరుకున్నా.

**కళ్యాణదుర్గం టీ జనవరి 6,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కుందుర్పి మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో వందేళ్ల తరువాత జరుగుతున్న శ్రీ సవారమ్మ జాతరలో భాగంగా గ్రామస్థులు ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బ్బు గారికి, టీడీపీ నాయకులు అడుగడుగున గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జాతర లు,పండుగలు జరుపుకునేది ప్రజలు వారి బంధువులు, మిత్రులు సంతోషంగా జరుపుకునే దని అలాంటి చోట పోటీ కోసం జరగకూడదని, అలా చేసి ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూ డదని, చిన్న పెద్ద అయిన దేవుళ్ళను మంచి చేయాలని కోరుకోవా లని అన్నారు. అలాగే అమ్మ వారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండా లని సవారమ్మను కోరు కున్నా నని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం మాజీ సర్పంచ్ రాఘవేంద్ర బాబు,బీకేహెచ్‌రాజగోపాల్, వెంకట రమణల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పలకరించి వారి విందును స్వీకరించడం జరిగింది.ఈ క్రమం లో చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున గ్రామ దేవత సవారమ్మ దేవి జాతర ఉత్సవానికి పాల్గొనడం జరిగింది.







# ఏఎస్ పేటలో లాడ్జిలను తనిఖీ చేసిన సంగం సిఐ శ్రీనివాసులు రెడ్డి...



**ఏఎస్ పేట/ఆత్మకూరు, జనవరి 06,ప్రజా జ్యోతి:** ఏఎస్ పేటలో ఉన్న లాడ్జిలను మంగళవారం సంగం సిఐ శ్రీనివాసులు రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగాపలు లాడ్జిల్లో రిజిస్టర్లు తనిఖీ చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.లాడ్జిల నిర్వాహకులు కస్టమర్ల ఆధార్ వివరాలు తప్పనిసరిగా తీసుకొని రూములు అద్దెకు ఇవ్వాలన్నారు.అసాంఘిక శక్తులకు, అనుమానాస్పద వ్యక్తులకు రూములు ఇవ్వరాదన్నారు.నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో సిఐ వెంట స్థానిక ఎస్ఐ సైదులు, ఏఎస్ ఐ భాస్కర్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## బంగారు పతకం సాధించిన ఆత్మకూరు కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి సయ్యద్. మొహిద్దిన్ ఖాదరి



**ఆత్మకూరు, జనవరి 06,ప్రజా జ్యోతి:** ఆత్మకూరులో ఏడవ తరగతి చదువుతున్న సయ్యద్. మొహిద్దిన్ ఖాదరి అనే విద్యార్థి పెన్కాక్ సిలాట్ యుద్ధ కళ నందు బంగారు పథకం సాధించారు. పెన్కాక్ సిలాట్ ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాడు.. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో శ్రీకాకుళంలో జరిగిన ఈ పోటీలలో ముగ్గురితో తలపడి ఫైనల్లో గెలిచి బంగారు పతకం సాధించాడు.. ఇటీవల జరిగిన బాలికల పోటీలలో ఇతని సోదరి సయ్యద్.ఇరంఅజ్ర కూడా బంగారు పతకం సాధించడం విశేషం. బంగారు పతకం సాధించిన మొహిదీన్ ఖాదిరికి, కోచ్ సాయికిరణ్ కు కుటుంబ సభ్యులు బంధువులు అభినందనలు తెలిపారు.. ఒకే కుటుంబం నుండి చిన్నారులైన ఈ ఇద్దరు అన్నా చెల్లెలు ఈ యుద్ధకళలో బంగారు పతకాలు సాధించడం ఆత్మకూరుకే గర్వకారణంగా ప్రజలు తెలుపుతున్నారు.

# ఇన్చార్జి టీచరు ఆయాపై విచారణ..



**చాగలమర్రి జనవరి 6( ప్రజా జ్యోతి) :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో 4 వ సెంటర్ ఇన్చార్జి హసనమ్మ, అంగన్వాడి సహాయకురాలు పై ఐసిడిఎస్ సిడిపిఓలు తేజేశ్వరి, ఉమామహేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ విజయ, సూపర్వైజర్ సుశీల మంగళవారం విచారణ చేపట్టారు. ఐసీడీఎస్ నుండి 4 వ సెంటర్ కు సరఫరా అయ్యే పౌష్టికాహారం, పాలు ,గుడ్లు, తదితరములు స్వాహా చేస్తూ సమయానికి కేంద్రానికి రాకపోవడం ద్వారా అంగన్వాడి కేంద్రం లబ్ధిదారులు ఇబ్బందులకు గురయ్యారు. గ్రామస్తులు అంగన్వాడి కేంద్రం ఇన్చార్జి టీచర్ , ఆయాలపై జిల్లా కేంద్రంలోని స్పందన లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు మేరకు ఐసీడీఎస్ అధికార బృందం విచారణ చేపట్టి నివేదికలను తయారు చేశారు. విచారణ నివేదికలను జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు సమర్పిస్తామని అధికార బృందం సిడిపిఓలు తెలిపారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా శివ పార్వతుల పల్లకి ఉత్సవం......



**చాగలమర్రి న్యూస్ టీ ( ప్రజా జ్యోతి) జనవరి 7 :** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా శివ స్వాముల ఆధ్వర్యములో పల్లకి ఉత్సవం ఆలయ అధ్యక్షుడు వీరంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి నేతృత్వంలో వైభవంగా నిర్వహించారు.శివ స్వాములు మాట్లాడుతూ ప్రతి సోమవారం సాయంత్రం 7 గంటలకు శివ పార్వతుల పల్లకి ఉత్సవం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఆలయ పూజారి నాగభూషణం అర్చకత్వంలో శివునికి నమక చమక రుద్రాలతో పంచహారతులు ఇచ్చి శివ పార్వతులకు విశేష పూజలు జరిపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షుడు వీరంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి , ప్రశాంత్ కుమార్ రెడ్డి , వందవాసి శివ సుబ్బ చక్రధర్ , యశ్వంత్ , శివ స్వాములు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు , పసుల ప్రసాద్ , దుర్గం ఎల్లారెడ్డి , రమణ కుమార్ , అంగడి విశ్వనాథ్ , చాణిక్య , శివ స్వాములు , తదితరులు పాల్గొన్నారు.

## కంది కట్టి, వేరుశనగ పొట్టు వాములకు నిప్పు



**గుత్తి జనవరి 6 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తి మండలం ఊబిచెర్ల గ్రామంలో సోదరులు చలపతి, రమేష్ అనే రైతులకు చెందిన కంది కట్టి, వేరుశనగ పొట్టు వాములకు మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మంటల్లో కంది కట్టి, వేరుశనగ పొట్టు వాములు పూర్తిగా కాలిపోయాయి. భారీగా నష్టం వాటిలినట్లు బాధిత రైతులు చలపతి, రమేష్ వాపోయారు. పోలీసుల దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు.

## నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

– ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) చొరవతో రాజ్యసభ సభ్యులు,ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సానా సతీష్ ను ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాగవంశం కళ్యాణమండపానికి అవసరమగు నిధులను మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సానా సతీష్ స్పందిస్తూ తన రాజ్యసభ నిధులనుంచి తప్పక కళ్యాణమండపానికి నిధులను మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు.అడిగిన వెంటనే నిధుల మంజూరుకు సహకరించినందుకు సతీష్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ నాగవంశ సామాజిక వర్గ అభివృద్ధే తన ధ్యేయమన్నారు. ప్రతీ జిల్లాలో నాగవంశ కళ్యాణ మండపాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న అని ,ఈ కళ్యాణ మండపాలు వివాహ ,సాంస్కృతిక కార్యక్రమాలకు ,సమావేశాలకు ఉపయోగపడయన్నారు. వీటితోపాటు నాగవంశాన్ని బీసీ డి నుండి బీసీ ఏ చేర్చేందుకు నాగవంశీయులందరూ కృషి చేయాలన్నారు.

# ఈ నెల 11 న శ్రీకాకుళంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు

– సంక్రాంతి సందర్భంగా కళింగ వేదిక ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు
– పోటీలలో విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతి
– జనవరి 9 వరకు రిజిస్టేషన్ కు చివరి తేదీ




**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీకాకుళం పట్టణంలో ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్ , సెవెన్ రోడ్ జంక్షన్ వద్ద కళింగ వేదిక ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 11 న జిల్లా స్థాయి ముగ్గుల పోటీలను నిర్వహించనున్నామని నిర్వాహకులు పత్రికా ప్రకటనలో తెలిపారు. పోటీలలో పాల్గొనాలని అనుకునే వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది , రిజిస్ట్రేషన్ గడువు జనవరి 9 తో ముగుస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితం అని ,ఎటువంగి ఫీజు చెల్లించాల్సిన అవసరమా లేదన్నారు. జనవరి 9 లోగా నమోదుచేసుకున్నా వారికే పోటీ లో పాల్గొనే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ముగ్గుల పోటీలకు పాల్గొనే వారు తమకు కావలసిన రంగులను స్వయంగా తమ వెంట తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి కల వారు ఈ ఫోన్ నెంబర్లను సారధించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. పోటీలలో గెలిచిన మహిళలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతి రూ. 20000 ,రెండవ బహుమతి 15000 ,మూడవ బహుమతి 10000 తో పాటు 5 మందికి కన్సొలేషన్ గా 5000 రూపాయల విలువగల బహుమతులు అందించనున్నామన్నారు. ఎటువంటి రికమండేషన్లు లేకుండా అందరికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ ,నిజమైన ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడమే కళింగ వేదిక ఆహ్వాన కమిటీ లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని మహిళలు , యువతులు ఈ పోటీలలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# డొంకరాయిలో యువతకు తేనె టీగల బాక్సుల పంపిణీ

స్వయం ఉపాధి దిశగా పౌర చర్య కార్యక్రమాలలో భాగంగా
సిఆర్పిఎఫ్,రాష్ట్ర పోలీసుల చొరవతో..



**వై.రామవరం,జనవరి 06 (ప్రజాజ్యోతి) :** మన్య ప్రాంత యువత ఆర్థికంగా ఎదిగేందుకు,స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా డొంకరాయిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పోలవరం జిల్లా, వై.రామవరం మండలం డొంకరాయి గ్రామంలో మంగళవారం కేంద్ర రిజర్వ్ పోలీసు బలగాలు( సిఆర్పిఎఫ్), రాష్ట్ర పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఃపౌర చర్య కార్యక్రమంః ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువతకు తేనెటీగల పెంపకంపై అవగాహన కల్పించడంతో పాటు,వారికి అవసరమైన సామగ్రిని అందజేశారు.ఃఉపాధికి బాటలు.. యువతకు శిక్షణః..గ్రామీణ ప్రాంతాల్లో సహజసిద్ధంగా దొరికే వనరులను ఉపయోగించుకుని యువత ఆర్థికంగా బలోపేతం కావాలని అధికారులు ఈ క్రమంలో పిలుపునిచ్చారు.తేనెటీగల పెంపకం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయాన్ని ఎలా పొందవచ్చో నిపుణులు వివరించారు.శిక్షణ అనంతరం డొంకరాయి మరియు పరిసర గ్రామాల నుంచి వచ్చిన సుమారు 30 మంది యువకులకు ఉచితంగా తేనెటీగల బాక్సులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర రిజర్వ్ పోలీసు బలగాల (42వ బెటాలియన్) కమాండెంట్ ధర్మ ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయనతో పాటుఇన్స్పెక్టర్ బి..లోకేష్,ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్,డొంకరాయి ఎస్సై చరణ్ నాయక్,ఎంపీటీసీ కరక వెంకటరమణ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.కమాండెంట్ ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ..ఃయువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, ఇలాంటి స్వయం ఉపాధి పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా స్థిరపడాలి.తేనెటీగల పెంపకం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా,గ్రామాల్లో ఆర్థిక పరిపుష్టికి దోహదపడుతుందిః అని పేర్కొన్నారు.తమకు ఉపాధి మార్గం చూపినందుకు గ్రామ యువత హర్షం వ్యక్తం చేస్తూ, పోలీసు శాఖకు మరియు సీఆర్పీఎఫ్ బలగాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## నాకు న్యాయం చేయండి.. వృద్ధురాలి ఆవేదన






**ఆత్మకూరు జనవరి 06,ప్రజా జ్యోతి:** 30 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్న తన భూమిని ఇతరులు ఆక్రమించుకుంటూ తనపై దాడికి ప్రయత్నిస్తున్నారని మహిమలూరు నర్సమ్మ అనే ఆత్మకూరు మండలం మహిమలూరు గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు తమ భూమి కోసం ఆవేదన వెళ్ళబుచ్చారు. తనకు ఉన్న కొద్దిపాటి భూమితో పాటు తన పక్కనే ఉన్న కొంత ప్రభుత్వ భూమిని 30 ఏళ్లుగా తాను వ్యవసాయం చేసుకుంటూ తదితర పంటలను సాగు చేసుకుంటూ జీవిస్తున్నానని తనకు జీవనాధారంగా ఉన్న ఈ పొలంపై కొందరికి కన్ను పడి దీనిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తూ నాపై మరియు నా కుమారుడిపై దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారి నుండి ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పిస్తూ తమ భూమిపై ఇతరుల ప్రమేయం లేకుండా చూడవలసిందిగా మహిమలూరు. నరసమ్మ వాపోయింది.. ఇదే విషయాన్ని మంగళవారం గ్రామములో జరిగిన గ్రామసభలో నరసమ్మ ఆత్మకూరు తహసిల్దార్ పద్మజాకుమారి గారికి కలిసి తన సమస్యను తెలుపుకుంది... వృద్ధురాలు నరసమ్మ సమస్యని విన్న తహసిల్దార్ దీనిపై విచారణ చేపడతామని తెలిపారు..

## మైదుకూరు ఎమ్మెల్యే సహకారంతో వీరభద్ర స్వామి రథం తయారీ పనులు ప్రారంభం




**జనవరి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** చాపాడు మండలం అల్లాడుపల్లె దేవస్థానం లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారం తో శరవేగంగా వీరభద్ర స్వామి వారి రథం తయారీ పనులు.. పూజలు నిర్వహించి పనులు ప్రారంభం. దాతల సహకారం ఎమ్మెల్యే కృషి తో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో 33 లక్షల రూపాయల నిధులతో రథం తయారీ పనులు చేపట్టిన దేవస్థానం చైర్మన్ పెరుగు వీరనారాయణ, ఈవో శంకర్ బాలాజీ. రథం తయారీకి దాత ముత్యాలపాటి శేషగిరిరావు ఆయన సతీమణి జయమ్మ 10.80 లక్షలు సహాయం చేయడం పట్ల చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు. దాతల నిధులు ప్రభుత్వ వాటా నిధులు మొత్తం కలిపి 33 లక్షల రూపాయల నిధులు సమకూరాయన్న చైర్మన్ నారాయణ. 3వందల సంవత్సరాల చరిత్ర కలిగిన వీరభద్ర స్వామి దేవస్థానం కు నేడు రథం ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్న చైర్మన్ వీరనారాయణ యాదవ్. ఫిబ్రవరి 13 న రథోత్సవం నాటికీ పూర్తి చేసి నూతన రథం పై ఊరేగింపు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుంది అని తెలిపిన చైర్మన్ నారాయణ. అన్నదానానికి విరివిగా దాతలు విరాళాలు అందించాలి.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారం వీరభద్ర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఎండోమెంట్ శాఖ అధికారుల సహకారంతో దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

## సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ సమస్యలపై సంబంధిత శాఖ అధికారికి వినతి పత్రం



**జనవరి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మైదుకూరు డివిజన్ పరిధిలో ఉన్న వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు వారి సమస్యలపై మైదుకూరు డివిజన్ ఏడిఏ కి అలాగే చాపాడు మండల వ్యవసాయ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ లో భాగంగా ఈ పంట నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని కోరుకుంటున్నాము ఎందుకనగా ప్రతి సర్వే నెంబరు కి వెళ్లి పంట నమోదు చేయాలి ఆ పంట నమోదు కూడా 20 మీటర్లు మాత్రమే జియోఫెన్సింగ్ ఉండటం వల్ల వరి పొలాలలో గట్ల మీద వెళ్లడానికి మహిళా ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు దయచేసి జియో ఫెన్సింగ్ ని 5 వందల మీటర్ల కి పెంచాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మొదటగా వారు వ్యవసాయ శాఖ సంబంధించిన అన్ని పనులను అనగా ఎరువుల పంపిణీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు అలాగే పంట నమోదు కార్యక్రమం ఇలా అన్ని వ్యవసాయ డిపార్ట్మెంట్ కి సంబంధించిన అన్ని పనులు చేయడం జరుగుతుంది. కానీ ఒకవైపు సచివాలయం కు సంబంధించిన అన్ని సర్వేలు అదే టైంలో చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున మాకు సచివాలయ సర్వేల నుంచి మినహాయించాలని కోరడం జరిగినది.అలాగే వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులను మా మదర్ డిపార్ట్మెంట్ అయిన అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ లోకి మమ్మల్ని పూర్తిస్థాయి విలీనం చేస్తారని కోరుకుంటున్నాం. అలాగే ఆర్ఎస్కే సిబ్బంది దగ్గర పంట నమోదు చేయడానికి 2019లో టాబ్లు ఇవ్వడం జరిగినది అవి ఇప్పుడు ప్రజెంట్ వర్కింగ్ లో లేవు కావున మాకు కొత్త సెల్ మరియు సిమ్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. క్షత్రస్థాయిలో రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సలహాలు సూచనలు ఇస్తూ ఉండే మాకు రైతు సేవ కేంద్రంలో నెలవారి మెయింటెనెన్స్ ఖర్చులు నిమిత్తం ప్రతి సచివాలయాలకు ఇస్తున్న విధంగానే మా రైతు సేవ కేంద్రాలు కూడా 2 వేలు చొప్పున ఇవ్వాలని కోరుకుంటున్నామని, ఈ కార్యక్రమంలో కడప జిల్లా గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘం అధ్యక్షుడు గొరిగెనూరు చిట్టిబాబు ( ఏపీడబ్ల్యూవిఏఏ 360/2022 ) మరియు చాపాడు మరియు దువ్వూరు, మైదుకూరు, రాజుపాలెం కి సంబంధించిన వి ఏ ఏ/విహెచ్ఏ లు పాల్గొన్నారు.

# ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి.






**ఎమ్మిగనూరు జనవరి 06 (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర స్థాయిలో ప్రసిద్ధిగాంచిన ఒంగోలు ఎద్దులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉత్తమ జాతి ఎద్దులు ఈ బలప్రదర్శనలో పాల్గొన్నాయి. పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా కీ. శే. బివి మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీల్లో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.రాష్ట్ర స్థాయిలో ప్రసిద్ధిగాంచిన ఒంగోలు ఎద్దులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉత్తమ జాతి ఎద్దులు ఈ బలప్రదర్శనలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతు రైతులకు ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలిగించేదిగా ఉండగా, పెద్ద సంఖ్యలో రైతులు, పశుపోషకులు ఆసక్తిగా వీక్షంచారు.ఒంగోలు ఎద్దుల ప్రాముఖ్యతను, వ్యవసాయానికి వాటి పాత్రను గుర్తు చేస్తూ ఈ బలప్రదర్శన రైతు సంస్కృతిని ప్రతిబింబించింది.రైతులు దేశానికి వెన్నెముకలని, వారి సంక్షమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని తెలిపారు. రైతులకు అండగా ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు, పశుపోషకులు, స్థానిక నాయకులు, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, బందే నవాజ్,మాజీ కౌన్సిలర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వన్ మంత్.. వన్ విలేజ్, ఫోర్ విజిట్స్‌కు శ్రీకారం.....

**- నాలుగు సార్లు గ్రామ పరిశీలనతో శాశ్వత పరిష్కారం**

**తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్:**

**మర్రిపాడు/ఆత్మకూరు, జనవరి 06,ప్రజా జ్యోతి:** నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సరికొత్త ఐడియాలతో పురుడు పోసుకున్న ‹వన్ మంత్.. వన్ విలేజ్ ఫోర్ విజిట్స్›కు మంగళవారం మండల కేంద్రంలోని మర్రిపాడు సచివాలయ ప్రాంగణం లో స్థానిక మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్ ప్రారంబించారు.నాలుగు సార్లు గ్రామ పరిశీలన తో శాశ్వత పరిష్కారం చూపుతారానే ధీమా ప్రజల నుంచి వ్యక్తమౌతుంది.ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యట న కార్యక్రమం‹ అనేది ప్రభుత్వ అధికారులు ఒక గ్రామాన్ని ఎంచుకుని, నెలలో నాలుగు సార్లు వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించడం, ముఖ్యంగా రెవెన్యూ మరియు ఇతర వివాదాలను పరిష్కరించే లక్ష్యంతో అమలు చేసే కార్యక్రమం, అధికారులు నేరుగా ప్రజలతో మమేకమై సమస్యల మూలాలను తెలుసుకునె అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు మంగళ వారం స్థానిక తహసీల్దార్ వన్ విలేజ్.. పోర్ విజిట్ కార్యక్రమం అమలులో ప్రజల ముంగిటకే యంత్రాంగాన్ని తీసుకు వెళ్లి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి ఃభూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అర్జీ దారులకు తెలియజేసారు.ఈ కార్యక్రమం ద్వారా రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించి పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమం ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత దగ్గర చేయడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన కార్యక్రమం అని కలెక్టర్ హిమాన్షు శుక్లా పై గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్,ఆర్ ఐ సాయి కిరణ్, వీఆర్వో వెంకటేశ్వర్లు, సర్వేయర్ సుదర్శన్, అర్జీ దారులు, గ్రామస్తులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ మరియు కబడ్డీ టోర్నమెంట్లను ఎమ్మెల్యే బీవీ ప్రారంభించారు.



**ఎమ్మిగనూరుజనవరి 06(ప్రజా జ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా, స్వర్గీయ శ్రీ బి.వి. మోహన్ రెడ్డి స్మృతికి అంకితంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ మరియు కబడ్డీ టోర్నమెంట్లను ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ప్రారంభించారు.అలాగే జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, జిల్లా సైక్రటరీ బందే నవాజ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా కబడ్డీ మరియు షటిల్ ఆటల్లో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొంటూ, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రోత్సహించారు.క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమని, క్రీడాకారులకు ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం - ఎమ్మెల్యే పుట్టా



**దువ్వూరు,జనవరి 06 ( ప్రజా జ్యోతి ) :** పల్లె పండుగ 2.0 లో భాగంగా దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో నిర్వహించిన "స్వచ్ఛ సంక్రాంత్రి గ్రామసభ" కార్యక్రమానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హాజరయ్యారు. అలాగే 10 లక్షల రూపాయలతో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సీసీ రోడ్లను, అలాగే మినీ గోకులం షెడ్ నిర్మాణానికి టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి,పంచాయతీ రాజ్ ఎఈ సుబ్రహ్మణ్యం, ఏపీఓ లక్ష్మ నారాయణ, మండల అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు మరియు మండల వివిధ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,తదితరుల పాల్గొన్నారు.

## మాతృభూమి సేవా సంస్థ. జనసేన పార్టీఆధ్వర్యంలో ఎక్కాగూడగ్రామంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి అధ్యక్షతనమెగా వైద్య శిబిరం ఏర్పాటు.




**17.మంది యువకులు ఉచిత రక్తదానం.**


గిరిజన మహిళలకుఅనంతగిరి ఎస్.ఐ శంకర్రావు. జనసేన పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి చెట్టి చిరంజీవి చేతులు మీదుగా రగ్గులు పంపిణీ. అనంతగిరి మండలం. జనవరి 6. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. .రక్తదానం. నేత్రదానం వంటికార్యక్రమాలు చేపట్టి మానవసేవయే మాధవ సేవగా భావించి మాతృభూమి సేవా సంస్థ. జనసేన పార్టీ కలయికతో అనేక నిర్వహణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. ఎగువ శోభ గ్రామపంచాయతీ పరిధి హెక్టా గూడా గ్రామంలో మంగళవారం నాడు అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టం మురళి అధ్యక్షతన మాతృభూమి సేవా సంస్థ. జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన వైద్య శిబిరం ఏర్పాటు జరిగింది. రక్తదానం చేద్దాం.ప్రాణాలు కాపాడుదాం అనే నినాదంతో రక్తదాన శిబిరానికి వచ్చిన యువకులు 17. మంది ఉచితంగా రక్త దానం చేశారు. మండలంలో ఇప్పటివరకు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన దాఖలు లేవు కానీ నేడు హెక్టాగూడ గ్రామంలో మాతృభూమి సేవా సంస్థ. జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం వల్ల ఎంతమంది ప్రాణాలు కాపాడువచ్చో తద్వారా ఎటువంటి ఉపయోగాలు ఉంటాయో తెలియజేశారు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాపాల్గొన్న అనంతగిరి ఎస్ఐ శంకర్రావు. అరకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చిరంజీవి గిరిజనులకు రగ్గులు పంపిణీ చేశారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు. ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి హాట్ బాక్సుల (గృహోపకరణాలు) వితరణ

### దివ్యాంగుల ప్రగతి - అదే సమాజ పురోగతి

### వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అంబవరం ప్రభాకర్ రెడ్డి

**జనవరి 6 డాక్టర్ ప్రతాప్ రాజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఇటీవల జరిగిన అంధుల వరల్డ్ కప్ క్రికెట్ పోటీలలో, మన భారతీయ అంధమహిళా క్రికెటర్లు చూపిన ఆత్మస్థైర్యం, తెగువ, గెలుపు సాధించాలనే పట్టుదల, అంకితభావం, దేశభక్తిలాంటి అంశాలను స్ఫూర్తిగా తీసుకొని, దివ్యాంగులు అన్నిరంగాలలో రాణించాలని, అవయవాలు లేకపోయినా అద్భుతాలు సృష్టిస్తున్న మన ప్యారా ఒలంపిక్ పోటీలవిజేతలు మనందరికీ ఆదర్శశీ కావాలని, 1809, జనవరి 4న ఎక్కడో ఫ్రాన్స్ లో జన్మించి, తాను ఆవిష్కరించిన చుక్కలలిపి ద్వారా ప్రపంచానికే వెలుగునిచ్చిన మహనీయుడు లూయి బ్రెయిలీ, 1852 జనవరి 6న ఇదే రోజు మరణించారని, ఎన్నిశతాబ్దాలు గడిచినా, బ్రెయిలీ కీర్తి ప్రతిష్టలు ఆచంద్ర తారార్కం, అజరామరంగా ఈవిశ్వం ఉన్నంతవరకు నిలిచి ఉంటాయని, ఆయనను ఆదర్శంగా తీసుకుని దివ్యాంగులు బహుముఖ ప్రజ్ఞాశాలుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పులివెందుల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అంధవికలాంగుల ఆశాజ్యోతి లూయి బ్రెయిలీ 174వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరురోడు లోగల వికలాంగుల కమ్యూనిటీభవనంలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయశాఖ సహాయసంచాలకులు అంబవరం ప్రభాకర్ రెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మిక చైతన్యకారుడు పలగాని శివనాథ్ యాదవ్ తో కలిసి, బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా ప్రభాకర్ రెడ్డి ఆర్థికసహాయంతో 20మంది దివ్యాంగులకు హాట్ బాక్సులు, స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈసందర్భాన్ని పురస్కరించుకొని వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డిని, ఆధ్యాత్మిక చైతన్యకారుడు పలగాని శివనాథ్ యాదవ్ రాజ్ ను వికలాంగుల నెట్ వర్క్ తరపున దృశ్యాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ్ రెడ్డి, కార్యదర్శి సునీల్, లింగాల మండల వికలాంగులసంఘం అధ్యక్షులు తమటం చంద్ర ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మైలవరం నియోజకవర్గంలో రహదారులకు మహర్దశ.

### రహదారుల అభివృద్ధికి శంకుస్థాపన...!!!

### మైలవరం-నూజివీడు రోడ్డు అభివృద్ధికి శంకుస్థాపన...!!!

**జి.కొండూరు:(జనవరి 06,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరం రావు జి.కొండూరు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్,ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి, అలాగే విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తో కలిసిరహదారుల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గారు మాట్లాడు తూ....గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగానే రహదారులు పూర్తి అధ్వాన్నంగా మారాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.అలాగేవిజయవాడ-విస్సన్నపేట ప్రధాన రహదారి వయా వెల్లటూరు, కోడూరు మీదుగా గణపవరం వరకు అభివృద్ధికి రూ.3.90 కోట్లు ఆర్ అండ్ బి శాఖ నుంచి మంజూరయ్యాయన్నారు.ఇదే రహదారి మైలవరం మండలంలోని గణపవరం నుంచి రెడ్డిగూడెం మండలంలోని మద్దులపర్వ గ్రామం వరకు అభివృద్ధికి రూ.3.00 కోట్లు మంజూరయ్యాయని,ఇదిలా ఉండగా మైలవరం నుంచి నూజివీడు వెళ్లే రహదారి వెల్వడం క్రాస్ రోడ్డు వరకు ఇప్పటికే రూ.6 కోట్ల వ్యయంతో చేపట్టిన బీటీ రహదారి అభివృద్ధి పనులు పూర్తికాగా, ఇక్కడి నుంచి వయా చంద్రాల మీదుగా నూజివీడు వెళ్లే మార్గంలో మైలవరం నియోజకవర్గ పరిధి వరకు పూర్తిగా అభివృద్ధికి మరో రూ.14.45 కోట్లు మంజూరయ్యాయన్నారు.మైలవరం నియోజవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులను మంజూరు చేసిన మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి నియోజకవర్గ ప్రజలు తరఫున ఎమ్మెల్యే వసంత హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధనరెడ్డి మాట్లాడుతూ ప్రధాన బీటీ రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు చేసిన కృషి ఫలించిందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఆయన పడుతున్న శ్రమ స్ఫూర్తిదాయకం అన్నారు.కందులపాడు - హెచ్ ముత్యాలంపాడు గ్రామాల మధ్య బుడమేరుపై హై లెవల్ వంతెన నిర్మించాల్సిన ఆవశ్యకతను, ప్రస్తుతం ఉన్న పాత వంతెన శిథిలావస్థకు చేరిన పరిస్థితిని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంత్రి జనార్ధనరెడ్డి గారికి స్వయంగా చూపుతూ వివరించారు. దీనికి యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి పనులు పలు చోట్ల చురుగ్గా జరుగుతుండగా, తాజాగా మూడు చోట్ల రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన గావించారు. దీనితో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల అభివృద్ధితో తమ చిరకాల వాంఛ నెరవేరుతుందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల) , ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# బాపట్ల ముఖచిత్రం మారబోతోంది

### ప్రధాన కూడళ్ల పునర్నిర్మాణంపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రత్యేక దృష్టి



**బాపట్ల జనవరి 06 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణానికి కొత్త గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా, ప్రధాన కూడళ్ల అభివృద్ధిపై బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేకంగా దృష్టి సారించారు. పట్టణంలో ట్రాఫిక్ ఒత్తిడి, సుందరీకరణ లోపాలను ఒకేసారి పరిష్కరించే దిశగా జంక్షన్ల పునర్నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు.మంగళవారం ఆయన మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి, పట్టణ సీఐ రాంబాబు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి గడియార స్తంభం, పాత బస్టాండ్, చిలురోడ్ (చీరాల రోడ్డు) వంటి కీలక కూడళ్లను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న రహదారి వెడల్పు, వాహనాల రాకపోకలు, ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకొని జంక్షన్లను ఆధునికంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.పట్టణ నడిబొడ్డున చరిత్రకు ప్రతీకగా నిలిచే మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా బాపట్లకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్న ఆలోచనను ఎమ్మెల్యే వెల్లడించారు. అయితే, విగ్రహాల ఏర్పాటుతో ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం కలగకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే జంక్షన్ల రీ-డిజైన్, సర్వీస్ రోడ్లు, ఫుట్‌పాత్‌ల పునర్వ్యవస్థీకరణ చేయాలని ఆదేశించారు.అలాగే డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం, రోడ్ల వెంట పచ్చదనం, వీధి దీపాల ద్వారా రాత్రివేళ భద్రత పెంచేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.బాపట్ల కేవలం పట్టణం కాదు౼ చరిత్ర ఉన్న నగరం. ఆ గుర్తింపుకు తగిన అభివృద్ధి తీసుకురావడం మా బాధ్యత అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.ఈ పరిశీలనలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఎల్ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే వసంత..!!!





**జి.కొండూరు:(జనవరి 06,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మంగళవారం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఎల్.ఓ.సిలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నే వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశ పత్రాలను కూడా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...అనారోగ్యానికి గురై కష్టాలలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి ఆపన్నహస్తంగా నిలుస్తోందన్నారు. విజయవాడ రూరల్ మండల పరిధిలో 7 గురికి రూ.3.97 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలోని 5 గురికి రూ.2.36 లక్షలు తాజాగా మంజూరు అయినట్లు స్పష్టం చేశారు.అలాగే తాజాగా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు1485 మందికి రూ.12.29 కోట్ల ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేసినట్లు వెల్లడించారు. తాజాగా నియోజకవర్గంలో 79 మందికి రూ.87 లక్షల సీఎంఆర్ఎఫ్ మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిలో 38 మందికి రూ.21.20 లక్షలు రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు కాగా, 41 మందికి రూ.65.80 లక్షలు ఎల్.ఓ.సీల రూపంలో మంజూరు అయినట్లు వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకుని అందరూ ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షంచారు. ఉత్తమ కార్యకర్తగా ప్రసంశ పత్రం పొందిన వీరాస్వామిని ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకం, రవాణా జరగాలి తాసిల్దార్ లక్ష్మ లావణ్య

### . అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు



**తాళ్లపూడి, జనవరి 6, ప్రజాజ్యోతి న్యూస్:** కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత ఆదేశాల ప్రకారం తాళ్ళపూడి మండలము లోని తాడిపూడి, ప్రక్కిలంక తాళ్ళపూడి, వేగేశ్వరపురం, బల్లిపాడు ఇసుక ర్యాంపుల పర్యవేక్షణకై వీఆర్వోలుకు డ్యూటీలు వేయడం జరిగిందని తాసిల్దార్ లక్ష్మ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్యూటి వేసిన అధికారులు ప్రతిరోజు రెండుసార్లు సీసీటీవీ మరియు ర్యాంప్ నుండి వెళ్లే వాహనాలు రిజిస్టర్ ను తనిఖీ చేసి ఇసుక నిల్వలు వివరాలను మరియు బయటకు వెళ్ళు ఇసుక ఆన్ లైన్ కు మరియు గ్రౌండ్ రిపోర్ట్ యొక్క డేటా వివరములు ఏమైనా తేడా ఉంటే వాటి వివరములు ర్యాంప్ నందు ఎంతమందిపనిచేయుచున్నారో వారి వివరములు ఏమైనా లారీలు సీజ్ చేసి ఉంటే వాటి వివరములు సీజ్ చేసిన లారీల ఎఫ్ ఐ ఆర్ వివరాలను సేకరిస్తారని అన్నారు.అలాగే ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం ఉదయం 06.00 గం ల నుండి సాయంత్రం 06.00 గం ల వరకు మాత్రమే అనుమతి ంచబడిన ఇసుక ర్యాంప్ ల నుండి సరైన బిల్లుల తో ఎటువంటి డ్రెడ్జింగ్ మిషన్ లు ఉపయోగించకుండా ఇసుక తవ్వకం మరియు రవాణా చేయాలన్నారు.ఇసుకనుతీసుకొని తీసుకువెళ్లే వాహనాల పై కచ్చితంగా టార్పాలిన్ కప్పుకుని వెళ్లాలన్నారు ర్యాంపుల పరిధి సమీపంలో రోడ్డుపై ఇసుక పడితే వాటిని సంబందింత ర్యాంప్ నిర్వాహకులు బాధ్యత తీసుకుని రోడ్డుపై పడిన ఇసుకను తొలగించాలన్నారు. అలాగే మండలంలో అక్రమంగా ఎటువంటి గ్రావెల్ తవ్వకాలు జరిగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# టైలర్లకు ఎస్బిఐ బ్యాంకు లో రుణాలు ఇవ్వాలి..

### ఎమ్మెల్యే కే.ఈ. శ్యాం కుమార్ కు వినతి పత్రం ఇచ్చిన టైలర్లు.



**తుగ్గలి జనవరి 6 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ ఎస్బిఐ పరిధిలో ఉన్న టైర్లట్లకు బ్యాంక్ మేనేజరు ఫీల్డ్ ఆఫీసర్ రుణాలు ఇవ్వడం లేదని వెంటనే టైలర్ లందరికీ రుణాలు ఇచ్చే ఏర్పాటు చేయాలని టైలర్ల అసోసియేషన్ సంఘం అధ్యక్షులు గిరి, సిటిజన్ టైర్ల ఉపాధ్యక్షులు కాసిం వలి (బాంబే ట్రైలర్), ప్రధాన కార్యదర్శి రంగస్వామి, ఉప కార్యదర్శిలు కృష్ణమూర్తి, రఘు మరికొంతమంది పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యామ్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ మాట్లాడుతూ టైలర్లకు పి ఎం ఈజిపి సబ్సిడీ రుణాలు అందించే విధంగా బ్యాంకు అధికారులకు తెలియజేస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైలర్లు పాల్గొన్నారు.

# రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో పాస్ బుక్ లు పంపిణీ తహసిల్దార్ లక్ష్మ లావణ్య



**తాళ్లపూడి, జనవరి 6, ప్రజాజ్యోతి న్యూస్ :** రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో రాజముద్రకలిగిన పట్టాదారుపాస్ పుస్తకాలను ఆయా గ్రామ సచివాలయాల నందు జనవరి 9వ తేదీ వరకు గ్రామ రెవెన్యూ అధికారులు భూ యజమానులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందని భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు తమ పాత పాస్ బుక్ ను సరెండర్ చేసి రాజముద్ర కలిగిన కొత్త పాస్ బుక్ ను తీసుకోవాలని తాసిల్దార్ లక్ష్మ లావణ్య తెలిపారు. రెవెన్యూ క్లినిక్ లో భాగంగా గతవారం వచ్చిన మూడు ఫిర్యాదులలో రెండు పరిష్కారం చేశామన్నారు

# కాండ్లో పల్లె మరియు ఉప్పలూరు గ్రామాల్లో పొలము పిలుస్తోంది కార్యక్రమము

### రబీలో సాగు చేసిన ప్రతి పంటను రైతులు పంట నమోదు చేసుకోవాలి అని సూచన

### యూరియా అతిగా వాడితే పంటలకు అనర్థం కలుగుతుంది అని తెలిపిన వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి




**జనవరి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని కాండ్లోపల్లె మరియు ఉప్పలూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి రభిలో సాగు చేసిన అన్ని పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అన్నారు.అలాగే రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే పథకాల గురించి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ప్రతి రైతు ఎపి ఎయిమ్స్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుంటే పథకాల గురించి సమాచారం తెలుస్తుంది అన్నారు. అలాగే గ్రామంలో సాగు చేసిన అనప పంటను పరిశీలించి,అనపకాయలను కోస్తున్న వ్యవసాయ కూలీలతో మాట్లాడి కూలీల రేటు తెలుసుకోవడం జరిగింది అన్నారు.అలాగే ఒక కిలో అనప కాయలు రైతుకు మార్కెట్ లో ఎంత రేటు లభిస్తుంది అని తెలుసుకున్నట్లు తెలిపారు.తదుపరి ఉప్పలూరు గ్రామంలో సాగు చేసిన కంది పంటను పరిశీలించి పూత సమయంలో మారుకా మచ్చలపురుగు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలి అని రైతులను కోరారు. అలాగే పురుగు నివారణకు కోరాజిన్ మరియు ల్యామిడా సైహలోత్రిన్ కలిపి పిచికారి చేయాలి అన్నారు.వీటితో పాటు 13.0.45 పొటాషియం నైట్రేట్ లీటరు నీటిలో10 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి అన్నారు.రైతులు అధిక మోతాదులో నత్రజని ఎరువులు వాడరాదు అన్నారు.యూరియా అధిక మోతాదులో వాడితే పంటలకు అనర్థం కలుగుతుంది అన్నారు.ప్రతి రైతు ఆయా పంటలకు సిఫారస్ చేసిన మేరకు మాత్రమే ఉపయోగించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ విహెచ్ ఏ ప్రశాంత్ కుమార్, గ్రామ నౌకర్ సతీష్ కుమార్ రెడ్డి,గ్రామ రైతులు ,వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## మంత్రి కి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే వసంత...!!



**జి.కొండూరు:(జనవరి 06,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వర రావు జి.కొండూరు):** మైలవరం శాసన సభ్యులు వసంత విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యా లయంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి వర్యులు బీసీ జనార్ధనరెడ్డి కి విజయవాడ ఎంపీ కేశినేని శివ నాథ్ (చిన్ని)తో కలిసి ఘనంగా స్వాగతం పలికారు.మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), తదితరులు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## కొల్లాపూరమ్మ జాతరకు హాజరైన ఉమామహేశ్వర నాయుడు.



**కళ్యాణదుర్గం : జనవరి 6,(ప్రజా జ్యోతి), డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గం పట్టణం మున్సిపాలిటీ పరిధిలో వైసీపీ నాయకులు మాజీ ఎంపీపీ వన్నూరు స్వామి, చరణ్, ఉమాపతి,రాజు మరియు పలువురు నాయకుల ఆహ్వానం మేరకు కొల్లాపూరమ్మ జాతరకు హాజరై అమ్మవారిని దర్శించుకుని అనంతరం నాయకులు ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు. మరియు జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్తి,రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ నాగరాజు,రాష్ట్ర బీసీ సెల్ సెక్రటరీ ఈ.రాము,కుందుర్పి మండల కన్వీనర్ హనుమంత రాయుడు, ఎనుములదొడ్డి సర్పంచ్ విజయ్,దొడగట్ట మురళి,బిక్కి గోవిందరాజులు,తిమ్మప్ప,నిజవల్లి మాజీ డీలర్ గోపాల్,కేంచంపల్లి రెడ్డప్ప,కదరంపల్లి అంజి,రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం లో భాగంగా ఉచిత మెగా కంటి ,ఆరోగ్య పరీక్ష శిబిరం

- పాఠశాలలు, కళాశాలల బస్ డ్రైవర్ల కోసం ఉచితంగా ప్రత్యేక శిబిరం ఏర్పాటు
- గురజాడ కళాశాలలో ఆర్.టి.ఓ శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహణ
- వైద్య సేవలను అందజేసిన సత్య సూర్యా డాక్టర్ శశిధర్ హాస్పిటల్ వైద్య బృందం



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:**జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం సందర్భంగా పాఠశాలలు , కళాశాలలు బస్ డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకుని ఉచిత మెగా కంటి ,సాధారణ ఆరోగ్య పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం లోని గురజాడ కళాశాలలో ఆర్.టి.ఓ శాఖ ఆధ్వర్యంలో సత్య సూర్యా డాక్టర్ శశిధర్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మంది డ్రైవర్లు ఉత్సాహంగా పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు ,రక్తపోటు ,బీపీ ,షుగర్ వంటి సాధారణ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. డ్రైవర్లకు కంటి చూపు సరిగ్గా ఉండటం రహదారి భద్రతకు ఎంతగానో అవసరమని వైద్యులు అవగాహన కల్పించారు . ఈ శిబిరంలో డాక్టర్ అన్నెపు శశిధర్ ( ఎం.డి జనరల్ మెడిషన్ ) , శశిధర్ హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ దానేటి హర్ష ( ఆర్.టి.ఓ మెడికల్ ఆఫీసర్ ) , డాక్టర్ బొడ్డేపల్లి అనూష ( ఎం.ఎస్ ఆప్తమాలజీ ) ,డాక్టర్ బమ్మిడి సందీప్ ( సర్జికల్ అంకాలజిస్ట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ డ్రైవర్ల కంటి ఆరోగ్యం , సాధారణ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. తమ ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు.

## ప్రజా దర్బార్ లో ప్రజల సమస్యల పరిష్కరానికి చొరవ చూపిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



**జనవరి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మంగళవారం అమలాపురం ఎమ్మెల్యే పుట్టా చైతన్య రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. అక్కడ ఉన్న అధికారులకు, ప్రజల సమస్యల త్వరగా పరిష్కరం చూపాలని ,ప్రతి అధికారికి తెలిపిన ఎమ్మెల్యే. మొదట సిసి రోడ్లకు శంకు స్థాపనకు,పూజలు చేసి ,పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి. టీడీపీ కార్యకర్త విజ్ఞప్తి మేరకు ,బుసిరెడ్డి .వెంకట సుబ్బారెడ్డి ఇంటికి స్వయంగా నడుచుకొంటు వెళ్లి, వారి కోరిక మేరకు,శీతల పానీయాలు త్రాగి,యోగక్షమాలు అడిగి తెలుసుకొన్న ఎమ్మెల్యే.అనంతరం రైతులకు నూతన పట్టా పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.అనంతరం ప్రజల సమస్యల ఆర్జి రూపముగా తీసుకొని,స్వయంగా అడిగి ,అక్కడే ఉన్న అదికారులకు ఇచ్చి త్వరగా పరిష్కరించాలని కోరారు. కొన్ని సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి అధికారులకు ,ఫోన్ చేసి ,పరిష్కరించాలని,కోరిన గౌరవ ఎమ్మెల్యే. సమస్యతో వచ్చిన ప్రజలకి ఆలస్యమైనా ఓపికతో విని,పరిష్కరించబడడానికి మార్గం చూపిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి. ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె మండలంలోని అధికారులు,ప్రజలు టీడీపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి అప్పులు.. ప్రజలకు గొప్పులు...!!

### ఇదే కూటమి ప్రభుత్వం తీరు..!!!

### వైఎస్ఆర్సిపి నాయకులు బుర్రి ప్రతాప్...!!




**జి.కొండూరు:(జనవరి 06,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని జిల్లా అధికార ప్రతినిధి బుర్రి ప్రతాప్ ఆయన కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఈ రాష్ట్ర ప్రభుత్వం అప్పులు మూటతో ఈ రాష్ట్ర ప్రజల మీద భారం మోపి ప్రజలను మభ్యపెట్టి లక్షల కోట్లు అప్పు చేసి గొప్పలు చెబుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేసే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టిందని ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి ప్రతాప్ ఎద్దేవా చేశారు. ఒకపక్క రాజధాని అభివృద్ధి చేయకుండా వేల ఎకరాలు భూసేకరణ చేస్తూ డెవలప్మెంట్ లేకుండా ఈ రాష్ట్రాన్ని అప్పులు ఊబుల్లో దించి ఈ కూటమి నాయకులు గొప్పలు చెబుతున్నారు అన్నారు. అయితే మరోపక్క భోగాపురం ఎయిర్పోర్ట్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి చేస్తే మేమే చేశామంటూ గొప్పలు చెబుతున్నారు. మరోపక్క మాజీ సిఎం జగన్ నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందేలా మెడికల్ కాలేజీలు కడితే ఈ కూటమి ప్రభుత్వం కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు కార్యక్రమం చేపట్టారు అన్నారు. కుటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు విధానాలను ప్రశ్నించే వైఎస్ఆర్ కార్యకర్తలను, నాయకులను, అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేసే విధంగా చేస్తుందన్నారు. ఈ కూటమి నాయకులు రాష్ట్రం అభివృద్ధి చేయకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన పనులు మేమే చేస్తున్నాం అని గొప్పలు చెప్పటం తప్ప ఇంకేమీ లేదని వారన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి అభివృద్ధి చేస్తామని 40 వేల ఎకరాలు భూసేకరణ అంతేకాకుండా ఈ రాష్ట్రానికి 2 లక్షల 93 వేల కోట్లు అప్పు చేసే కార్యక్రమం వీళ్ళు చేపట్టారు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ఒకటే అడుగుతున్న ఈ రాష్ట్ర ప్రజల కోసం మీరు మంచి చేయాలనుకుంటే సింగపూర్ చేస్తాం ఫ్యాక్టరీలు కడతాం అని గొప్పలు చెప్పటం కాదు ఉన్న రాజధాని అభివృద్ధి చేసి ఈ రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో దించుకోకుండా పనిచేస్తే బాగుంటుందని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని బుర్రి ప్రతాప్ డిమాండ్ చేశారు.

## అంబేడ్కర్ విగ్రహానికి అడ్డుగా స్థంబాలు పాతిన కరెంటు సిబ్బంది.

### తీవ్రంగా ఖండిస్తున్న దళిత సంఘాలు.

### విద్యుత్ స్థంబాలు తక్షణమే తొలగించాలి,లేని యెడల ధర్నాలు చేపడతాం.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : జనవరి 6,(ప్రజా జ్యోతి). :** కంబదూరు మండలం,గూళ్యం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగా కరెంటు స్తంభాలు పాతిన కరెంటు సిబ్బంది,అంబేద్కర్ వాదులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారు.దళిత సంఘాలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారు.పాతిన స్తంభాలను తక్షణమే తొలగించాలని తొలగించకపోతే ఈ విషయంపై పెద్ద ఎత్తున ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపడతామని అంబేద్కర్ వాదులు తెలియ జేస్తున్నారు.ఇలా చేయడం రాజ్యాంగ నిర్మాతను అగౌరవ పరచడం అవుతుందని,అంబేద్కర్ ఆశయాలను అంబేద్కర్ భావాజాలలు మీద నడిచే ఈ దేశంలో అంబేద్కర్ గారిని ఇలా అగౌరవపరిచే పనులు చేస్తే ఎలాంటి శక్తులు నై ఎదుర్కొనే సామర్థ్యం ఉందని అంబేద్కర్ ప్రజా సంఘాలు తెలియ జేస్తున్నాయి.ఈ విషయంపై కళ్యాణదుర్గం ఏఈ మరియుడీఈలు స్పందించి ఈ విషయానికి పరిష్కారం చూపించాలని.లేని యెడల ఇదే విషయంపై ఆర్డీవో ఎదుట ధర్నా చేపడుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు.

## మంత్రి సహకారంతో ఎట్టికేలకు సరస్వతి పల్లెకు రోడ్డు సౌకర్యం

### 25 ఏళ్ల కల నెరవేరడంతో ఆనందోత్సవంలో సరస్వతి పల్లి గ్రామస్తులు




**రామాపురం జనవరి 06 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని సరస్వతి పల్లి గ్రామానికి కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి నుండి రోడ్డు విషయంలో వివాదం ఉండడంతో సర్పంచ్ మున్నూరు భాష ఆ గ్రామ టిడిపి నాయకులు కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి చొరవ తీసుకొని రోడ్డు వేశారు. గత 30 సంవత్సరాల నుండి గత పాలకు లకు ఎన్నోసార్లు ఆ గ్రామ ప్రజలు నాయకులు రోడ్డు విషయమై మొరపెట్టగా గత పాలకులు మాటలతోనే మంత్రాలు చదువుతూ కాలం గడుపుతూ వచ్చారు. రోడ్డు విషయమై సర్పంచ్ మున్నూరు భాష గ్రామ నాయకులు అన్నయ్య బాబు తదితర టిడిపి ముఖ్య నాయకులు కలిసి మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి వెంటనే రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో దీంతో అధికారులు హుటా హుటిన గ్రామానికి తారు రోడ్డు వేయడంతో సరస్వతి పల్లి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసి మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 7న రాయచోటి జిల్లా చిత్రపట ఆవిష్కరణ ను జయప్రదం చేయండి



**రాయచోటి జనవరి 06 ప్రజా జ్యోతి :** 14 మండలాలకు కేంద్రంగా ఉన్న రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటి ంచాలని ప్రారంభిస్తున్న ఉద్యమంలో భాగంగా రాయచోటి జిల్లా చిత్రపటాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు రాయచోటి అంబే ద్కర్ ఫ్లెక్సీ వద్ద ఆవిష్కరిస్తున్నట్లు అఖిలపక్ష కమిటీ నేతలు ప్రకటిం చారు. ఈ కార్యక్రమానికి అఖిలపక్ష కమిటీ తో పాటు విద్యార్థి యువజన ఉపాధ్యాయ కార్మిక సోదరులు డాక్యుమెంట్ లేఖరులు జర్నలిస్టు సోదరులు ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని అఖిలపక్ష కమిటీ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరై రాయచోటి ప్రత్యేక జిల్లా సాధన కోసం చేస్తున్న ఉద్యమానికి తగిన సూచనలు ఇవ్వాలని వారు అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద అఖిలపక్ష కమిటీ నాయకులు విలేకరులతో మాట్లాడారు . ఈ కార్యక్రమంలో భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య జిల్లాల వర్కింగ్ టి.ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు పౌర హక్కుల సంఘం ఉపాధ్యక్షులు పి రెడ్డయ్య సహాయ కార్యదర్శి రవిశంకర్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్ జిల్లా కమిటీ నాయకులు నాగ ముని హెూమ యున్ భాష నిరంజన్ జగదీష్ రజక సంక్షమ సంఘం అధ్యక్షులు టి రమేష్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కలెక్టర్ సడన్ విజిట్



**బాపట్ల జనవరి 06 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ. అధికారులను ఆదేశించారు. మంగళవారం పిట్టలవానిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ అమలవుతున్న రిజిస్ట్రేషన్ విధానాలను నిశితంగా పరిశీలించారు.ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేసిన నేపథ్యంలో, ఆన్‌లైన్ విధానంలో జరిగే ప్రతి దశను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. స్లాట్ బుకింగ్, ఆధార్ అనుసంధానం, డాక్యుమెంట్ల నిక్షప్తం, వేలిముద్రలు, ఐరిస్ స్కాన్ వంటి ప్రక్రియలు నిబంధనల ప్రకారం అమలవుతున్నాయా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు.మంగళవారం ఆ కార్యాలయంలో జరిగిన ఎనిమిది రిజిస్ట్రేషన్ల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించిన కలెక్టర్, సంబంధిత డాక్యుమెంట్లను ఆన్‌లైన్ పోర్టల్‌లో పరిశీలించారు. భూముల మార్కెట్ విలువ, ప్రభుత్వ విలువ నిర్ణయ ప్రక్రియపై స్పష్టత కోసం నిజాంపట్నం మండలం మంచివాసి శ్రీనివాసరావుతో కలెక్టర్ మాట్లాడారు. ఆముదాలపల్లి గ్రామానికి చెందిన భూమి మార్కెట్ విలువ తెలుసుకునేందుకు రూ.50 చలానా చెల్లించి, ఆన్‌లైన్ ద్వారా పొందిన వివరాలను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు.రిజిస్ట్రేషన్ కార్యాలయ పోర్టల్ ద్వారా జరిగే క్రయవిక్రయాల వివరాలు, పట్టా భూముల డాక్యుమెంట్ల ధ్రువీకరణ, అమ్మకందారులుఉకొనుగోలుదారుల గుర్తింపు పత్రాల పరిశీలన ప్రక్రియలను కలెక్టర్ సమీక్షించారు. అలాగే పిట్టలవానిపాలెం మండలంలో 1957లో స్థాపితమైన రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించిన పాత దస్త్రాలు, 1957ఉ58 సంవత్సరాల రికార్డులను కూడా పరిశీలించారు. డాక్యుమెంట్ల నిల్వ గది నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు.సబ్ రిజిస్ట్రార్ డిప్యూటేషన్‌పై ఉన్న నేపథ్యంలో, సీనియర్ సహాయకుడు పఠాన్ హుస్సేన్ ఖాన్ నిర్వహిస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగంగా అందేలా పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పీవీపాలెం తహసీల్దార్ వెంకటేశ్వరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుర్నుతల అగ్రహారంలో రాజముద్ర తో కూడిన రైతు పాస్ బుక్కులు పంపిణీ చేసిన తాహసిల్దార్ క్రాంతి కుమార్, టిడిపి శ్రేణులు



**లక్కిరెడ్డిపల్లి జనవరి 06 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి మండలం, కుర్నూతల గ్రామంలోని సచివాలయము నందు రాజముద్ర తో రైతు ఫోటో వున్నా భూమి పాస్ బుక్కులను నరహరభట్లపల్లి, సోమభట్లపల్లి రైతులకు తాసిల్దార్ క్రాంతి కుమార్, టిడిపి శ్రేణులు అందించడం జరిగినది తాసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల పాస్బుక్కుల పంపిణీ కార్యక్రమంలో అందరూ పాల్గొని ఎవరి పాస్బుక్కులు వాళ్ళు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాను అందుబాటులో లేనటువంటి రైతులు కు మా సిబ్బంది మీ ఇంటి వద్దకే వచ్చి మీ పాస్బుక్కులు అందజేస్తారని తెలియజేశాడు ఎవరికైనా భూ సమస్యలు ఉన్న ఆన్లైన్ సమస్యలు ఉన్న ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేలో సరి చేసుకోవాలని సూచించాడు ఇంకా సమస్యలు ఎవరైనా ఉన్నవారు అర్జీలించి సరిచేసుకోవాలని తెలిపారు.రాజముద్రతో కూడిన రైతు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించిన వారిలో టీడీపీ రాష్ట్ర ముదిరాజ్ సాధికార కమిటీ సభ్యులు మండ్ల రామాంజనేయులు, వీఆర్వో లక్ష్మ కాంతమ్మ,వేల్పుచర్ల ఓబుల్ రెడ్డి, వైయస్ రమణ, వేముల మల్లికార్జున, జై.మోహన్, పవన్ కుమార్, యోగాంజనేయులు తదితరులు ఉన్నారు.

# ముఖ్య మంత్రి చంద్రబాబు కృషితోనే భోగాపురం ఎయిర్ పోర్ట్ కల సాకారం..ఎమ్మెల్యే వసంత...!!!



**జి.కొండూరు:(జనవరి 06,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో రూ.25 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిమెంట్ రహదారుల నిర్మాణానికి, రూ.36 లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో హెల్త్ సెంటర్ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగానే ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ...భోగాపురం ఎయిర్ పోర్టుపై ప్రతిపక్ష పార్టీ బోగస్ ప్రచారం చేస్తున్నదని, సీఎం చంద్రబాబు కృషితోనే భోగాపురం ఎయిర్ పోర్ట్ కల సాకారమైందని మైలవరం ఎమ్మెల్యే వసంత తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్టు విషయంలో ఎవరికో పుట్టిన బిడ్డ మేమే కారణం, మేమే పెంచాం అనే పరిస్థితులు దాపురించాయన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు పనులను అప్పట్లో సీఎం చంద్రబాబు ప్రారంభించారని ఎమ్మెల్యే వసంత తెలిపారు. అలాగే ఎన్నో పత్రికా సమావేశాల్లో అక్కడకు ఎర్రబస్సు వెళ్లదు...అభివృద్ధి లేని ప్రాంతమది అని అప్పట్లో ప్రతిపక్ష నేత విమర్శించాడన్నారు. 40 కిలోమీటర్ల పరిధిలోనే ఎయిర్ పోర్టు ఉంటే ఈ ఎయిర్ పోర్టుకు ఎవరు వస్తారని ఎన్నో హేళనలు చేసి, ఇప్పుడు ఎయిర్పోర్టు కల సాకారం అవుతుంటే అది నేనే చేశాను అంటూ నిస్సిగ్గుగా ప్రతిపక్ష పార్టీ, అతని గ్యాంగ్ చెప్పుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలన్నారు. ఒక్క అవకాశం ఇస్తే దాన్ని సద్వినియోగం పరుచుకున్నాడా, దుర్వినియోగం పరుచుకున్నాడా అనే విషయం ప్రజలు గమనించబట్టే 151 మధ్యలో మధ్యలో 5 పోయిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు నిర్మాణాత్మక పాత్ర పోషించాలన్నారు. అంతే కాకుండా నేనే చెప్పింది జరగాలని కోరుకుంటే మరింత పతనం తప్పదన్నారు. పీపీపీ విధానంలో వైద్య కళాశాలల అభివృద్ధికి చర్యలు చేపడితే కోటి సంతకాలని డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ఇకనైనా హుందాగా వ్యవహరించాలని, నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో అలజడులు సృష్టించి, గొడవలు చేసి, గందరగోళ పరచాలని ప్రయత్నం చేసి చివరకు తను తీసిన గోతిలో తానే పడి జైలులో కూర్చున్న వ్యక్తులకు సూచించారు. అలాగే ప్రజాస్వామ్య పద్ధతిలో హుందాగా వ్యవహరిద్దామన్నారు. ప్రజల మధ్యన వైషమ్యాలు రెచ్చగొడుతూ దిగజారి రాజకీయాలకు పాల్పడుతూ తద్వారా తన రాజకీయ పబ్బం గడుపుకుందామంటే ప్రజలకు మంచిది కాదని, నియోజకవర్గ పరిధిలోని ప్రధాన ప్రతిపక్ష నేతకు సూచించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇప్పటికి రూ.12.29 కోట్లు మంజూరు చేశామన్నారు. మైలవరం నియోజకవర్గంలో దాదాపుగా 95 శాతానికి పైగా ప్రధాన రహదారుల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. అలాగే గుంటుపల్లిలో ఎస్సి ఏరియాలో కమ్యూనిటీ ఏర్పాటుకు త్వరలోనే నిధులు కేటాయిస్తామని అన్నారు. కొండపల్లి ప్రధాన సెంటర్లో మెయిన్ రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ అఖిలపక్ష నేతలు అందరూ కొండపల్లి ప్రధాన రోడ్డు అభివృద్ధికి విజ్ఞప్తి చేశారన్నారు. పల్లెపండుగ 2.0తో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల రూపురేఖలు మారుతున్నాయన్నారు. హెల్త్ సెంటర్ నిర్మాణాలతో పేదలకు ఉచిత వైద్యం మరింత చేరువ అవుతుందన్నారు. పనుల్లో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## సిబ్బంది కొరతపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్




**మదనపల్లె జనవరి 06 ప్రజా జ్యోతి :** మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన ఓపి రిజిస్ట్రేషన్, ఇన్ పేషంట్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్ లను, రిజిస్ట్రేషన్ ప్రక్రియను, తనిఖీ చేసి పలు అంశాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ ను అడగగా సంబంధిత సమాధానాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్.. కలెక్టర్కు వివరించారు. ఆసుపత్రిలోని ఓపి గదులను, ఇన్ పేషెంట్ గదులను, ఐసీయూ వార్డును, తనిఖీ చేసి ఆసుపత్రి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులు సక్రమంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలోని మందుల స్టోరేజ్ గదిని తనిఖీ చేసి ఏ ఏ రకాల మందులు వస్తున్నాయి ఏ విధంగా స్టోర్ చేస్తున్నారు, ఆన్లైన్లో ఏ విధంగా వివరాలు పొందపరుస్తున్నారు, తదితర అంశాలను అక్కడ సిబ్బందిని అడిగారు. ఆసుపత్రికి వచ్చే మందుల వివరాలను ఈ-ఔషధీ వెబ్సైట్లో నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని గైనిక్ వార్డును తనిఖీ చేసి అక్కడ చికిత్స పొందుతున్న వారిని...డాక్టర్లు సమయానికి వస్తున్నారా సమయానికి మందులు ఇస్తున్నారా ఎటువంటి భోజనం పెడుతున్నారు వంటి పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సిటి స్కాన్, ఎంఆర్ఐ తదితర మెడికల్ పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆసుపత్రి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ ప్రక్రియ వేగవంతంగా ఉండాలని చికిత్స కోసం వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం.. పుట్టిన పిల్లలకు కేటాయించిన సంరక్షణ విభాగాన్ని తనిఖీ చేసి అక్కడ సిబ్బందికి తగు సూచనలు చేశారు. మెడికల్ ఆక్సిజన్ ప్లాంటును తనిఖీ చేసి ప్లాంట్_పాసిటీ ఎంత ఎన్ని రోజులకు వినియోగించుకోవచ్చు ఇటీవల పూర్తిస్థాయిలో ఆక్సిజన్ ఎప్పుడు నింపబడింది తదితర అంశాలను ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, సిబ్బంది కొరత, జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ, సైకియాట్రి, అనస్థీషియా తదితర విభాగాలకు డాక్టర్లు ఉన్నారా లేదా అని అడిగి, సిబ్బంది కొరతపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమయ్యే మెడికల్ పరికరాలు తదితర అంశాలపై నివేదికను సమర్పించాలని ఆదేశించారు.

# ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ప్రధాన లక్ష్యం..





## ఎమ్మెల్యే వసంత...!!!

**జి.కొండూరు:(జనవరి 06,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు గ్రామంలో రూ.36లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం (హెల్త్ సెంటర్) నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ.. పల్లెల్లో ఆరోగ్య నిలయాల నిర్మాణంతో వైద్యసేవలు



అందుబాటులోకి తేవడంతో పాటు ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను సాధించడం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ప్రధాన లక్ష్యమన్నారు. రూ.9.35 కోట్లతో నియోజకవర్గంలో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో భవనం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నుండి భావి భారత పౌరులను కాపాడుదాం.యుటిఎఫ్.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : జనవరి 6,(ప్రజా జ్యోతి).:** స్థానిక శెట్టూరు పోలీస్ స్టేషన్ లో ఎఎస్సై ఇస్మాయిల్ గారిచే యుటిఎఫ్ ఆధ్వర్యంలో గంజాయి నుండి విద్యార్థులను కాపాడుదాం అనే పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో యువతను గంజాయి మత్తు నుండి కాపాడటానికి యుటిఎఫ్ సంఘం చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. ఇలా సామాజిక స్పృహతో సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న యుటిఎఫ్ సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 శ్రీధర్, ఎంఈఓ-2 శ్రీమతి వాణీదేవి గారు,శెట్టూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ జిల్లా కార్యదర్శి ఓబులేష్,జిల్లా ఆడిట్ మెంబర్ అబ్దుల్ వాహబ్,ఖాన్,మండల అధ్యక్షులు రాజన్న,ట్రెజరర్ వెంకటేష్ మరియు మండల యుటిఎఫ్ నాయకులు చిరంజీవి,మంజునాథ్,మారెప్ప,ఎర్రిస్వామి,విశ్వనాథ్,రామశేఖర్,వెంకటేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ టెక్నాలజీతో కేసుల ఛేదన వేగవంతం

## శాఖాపరమైన అప్లికేషన్ల వినియోగంపై ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలు



**బాపట్ల జనవరి 06 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** కేసుల దర్యాప్తులో ఆలస్యం లేకుండా, పారదర్శకంగా, ప్రజలకు నమ్మకం కలిగే విధంగా స్మార్ట్ పోలీసింగ్‌ను అమలు చేయాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఐటీ కోర్ అధికారు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కీలక సూచనలు చేశారు. నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతికత కీలకంగా మారిందని పేర్కొన్న ఎస్పీ, వివిధ డిజిటల్ అప్లికేషన్లను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. కేసుల పురోగతిని ఆన్‌లైన్‌లో సకాలంలో అప్‌లోడ్ చేయకపోతే దర్యాప్తు ప్రభావితమవుతుందని హెచ్చరించారు. నాట్‌గ్రిడ్ ద్వారా డేటా విశ్లేషణ చేసి నేరగాళ్లను త్వరగా గుర్తించే అవకాశముందని తెలిపారు. సిసిటిఎన్ఎస్‌లో ఎఫ్ఐఆర్ నమోదు నుంచి చార్జ్‌షీట్ దాఖలు వరకు ప్రతి అంశాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. క్రైమ్ మాక్ వేదికగా అంతర్రాష్ట్ర నేరగాళ్ల సమాచారాన్ని వెంటనే పంచుకోవాలని అన్నారు. నేరస్థులకు శిక్ష పడాలంటే పక్కా ఆధారాలు అవసరమని, ఈ-సాక్ష్య అప్లికేషన్ ద్వారా వీడియోలు, ఫోటోలు, సాక్ష్యలను భద్రపరిస్తే కేసులు బలపడతాయని చెప్పారు. అత్యవసర కాల్స్‌కు సంబంధించి డయల్‌ఉ112 కాల్స్‌పై నిర్లక్ష్యం సహించబోమని, జీపీఎస్ ఆధారిత ట్యాబ్స్‌ను సమర్థంగా వినియోగించాలన్నారు. అలాగే మారుమూల ప్రాంతాల్లో డ్రోన్‌ల ద్వారా నిఘా పెంచాలని, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, సోషల్ మీడియా సీఐ వి. సూర్యనారాయణ, డీసీఆర్‌బీ సీఐ_. భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

# కడపలో శ్రీరామ మహా శోభాయాత్ర, కళ్యాణం.. ఏర్పాట్లపై అధికారులతో కీలక సమీక్ష



**జనవరి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** అయోధ్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 21, 22 తేదీలలో కడప మున్సిపల్ గ్రౌండ్స్‌లో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీరామ మహా శోభాయాత్ర మరియు శ్రీ సీతారాముల కళ్యాణం ఏర్పాట్లపై నేడు కలెక్టరేట్‌లోని పి జి ఆర్ ఎస్ హాల్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి అలాగే ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు ఘనంగా ఉండాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ అందురూ రాంప్రసాద్ రెడ్డి, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ ఎల్.చంద్రమోహన్ రెడ్డి, కార్పొరేటర్లు బాలకృష్ణారెడ్డి, నాగేంద్ర నాయుడు, సూర్యనారాయణ, సింగారెడ్డి రాంచంద్రారెడ్డి, జనసేన నాయకులు రమణ, పసుపులేటి మనోజ్,మహా శోభా యాత్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,